1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 10 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 10 Februry 2025 PAGES : 8 PRICE : 5/-

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN




# జీఎస్టీలో కనిపించని వెలుగులు

## ఏపీ జీఎస్టీ ఆదాయం నేల చూపులే

## జనవరిలో బీహార్ జీఎస్టీ ఆదాయం 8 శాతం పెరిగితే ఏపీలో జీరో

- పెద్ద రాష్ట్రాల్లో వృద్ధి నమోదు చేయని ఏకైక రాష్ట్రం ఏపీ
- 20 శాతం వృద్ధితో మొదటి స్థానంలో తమిళనాడు
- ఏప్రిల్%–%జనవరి జీఎస్టీ ఆదాయం చూసినా అదే పరిస్థితి
- 10 నెలల్లో బీహార్ జీఎస్టీ ఆదాయం 9.8 శాతం వృద్ధి
- ఇదే సమయంలో మన ఆదాయ వృద్ధి 1.2 శాతమే
- ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోవడమే కారణం అంటున్న నిపుణులు



**అమరావతి**

సంపద సృష్టించడం దేవుడెరుగు.. ఉన్న సంపదను కూడా నాశనం చేస్తోంది కూటమి సర్కారు. బీహార్ వంటి రాష్ట్రాలు కూడా సంపద సృష్టించడంలో దూసుకుపోతుంటే.. ఆంధ్రప్రదేశ్ మాత్రం తిరోగమనంలో పయనిస్తోంది. కూటమి సర్కారు అధికారం చేపట్టినప్పటి నుంచి జీఎస్టీ ఆదాయంలో నమోదవుతున్న క్షీణతలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. తాజాగా జనవరి నెల జీఎస్టీ ఆదాయంలో ఎటువంటి వృద్ధి లేకుండా స్థిరంగా ఉండగా, ఇదే సమయంలో దేశ జీడీపీ ఆదాయం 10 శాతం పెరిగితే.. బీహార్ మనకంటే అధికంగా 8 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2024 జనవరిలో రూ.3,587 కోట్లుగా ఉన్న జీఎస్టీ ఆదాయం ఈ ఏడాది జనవరిలో రూ.3,604 కోట్లకు చేరింది.
జనవరి నెల రాష్ట్ర ప్రజలకు అత్యంత ఇష్టమైన నెల. ఈ నెలలో సంక్రాంతి పండుగను పేదలు, ధనికులు.. ఎవరి స్తోమత మేరకు వారు ఘనంగా చేసుకుంటారు. కొత్త పంట చేతికందడంతో రైతులు ఏదో ఒక కొత్త వస్తువును కొనుగోలు చేస్తారు. అందుకే ప్రతి ఏటా జనవరి నెల జీఎస్టీ ఆదాయంలో భారీ వృద్ధి రేటు ఉంటుంది.
కానీ ఈసారి దీనికి భిన్నంగా జీఎస్టీలో ఎక్కడా సంక్రాంతి వెలుగులు కనిపించ లేదు. ఇదే సమయంలో బీహార్ జీఎస్టీ ఆదాయం 8 శాతం వృద్ధితో రూ.1,565 కోట్ల నుంచి రూ.1,684 కోట్లకు చేరింది. - మిగతా3లో



## టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి

- సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతం
- తమిళనాడు ప్రధాన భూభాగంతో కలుపుతూ పంబన్ రైల్వే బ్రిడ్జి
- పాత బ్రిడ్జి స్థానంలో అత్యాధునిక టెక్నాలజీతో కొత్త బ్రిడ్జి నిర్మాణం
- త్వరలో ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

# బడ్జెట్‌పై కసరత్తు

## మినిస్టర్స్, సెక్రటరీలతో సీఎం చంద్రబాబు కీలక భేటీ

## ఉదయం నుంచి సాయంత్రం వరకు

- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో పాలనా అంశాలపై చర్చ
- మొదటి సెషన్‌లో ఫైళ్ల క్లియరెన్స్, వాట్సప్ గవర్నెన్స్, మిషన్ కర్మయోగి, జీఎస్డీపీలపై చర్చ
- త్వరలో ప్రవేశ పెట్టే ఏపీ బడ్జెట్, శాఖల వారీగా ప్రగతి మేనిఫెస్టో అమలు, స్వర్ణాంధ్ర 2047 పై చర్చ




**విజయవాడ**

ఈ నెల 11వ తేదీన సచివాలయంలో అన్ని శాఖల కార్యదర్శులు, మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న ఈ సమావేశంలో పాలనా అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. రెండు సెషన్లుగా మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరగనుందని తెలియడంపై ఈ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై చర్చించనున్నారు. మొదటి సెషన్‌లో ఫైళ్ల క్లియరెన్సు, వాట్సప్ గవర్నెన్స్, మిషన్ - మిగతా3లో

# 2026 మార్చి 31 నాటికి నక్సలిజం నుంచి విముక్తి

- భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురెదురు కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం
- "నక్సలైట్ల నుంచి దేశానికి విముక్తి కలిగించే దిశగా బిజాపూర్‌లో భద్రతా బలగాలు భారీ సక్సెస్



# స్వయం పరిపాలనకు ఆ గ్రామమే నిదర్శనం

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు..
- కేంద్రం విడుదల చేసిన నిధులను పంచాయతీలకు కేటాయించకుండా అప్పటి సర్కార్ దారి మళ్లించింది
- గ్రామస్థాయి సమస్యలను స్థానిక సంస్థలే పరిష్కరించుకోవడం స్థానిక స్వయం పరిపాలనకు నిదర్శం
- గత ఐదేళ్ల కాలంలో పంచాయతీ నిధులను దుర్వినియోగం చేయడం ద్వారా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారు



**పశ్చిమ గోదావరి**

వైసీపీ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. కేంద్రం విడుదల చేసిన నిధులను పంచాయతీలకు కేటాయించకుండా అప్పటి జగన్ మోహన్ రెడ్డి సర్కార్ దారి మళ్లించిందని ఆయన మండిపడ్డారు. గ్రామస్థాయి సమస్యలను స్థానిక సంస్థలే పరిష్కరించుకోవడం స్థానిక స్వయం పరిపాలనకు నిదర్శమని పవన్ చెప్పుకొచ్చారు. కానీ గత ఐదేళ్ల కాలంలో - మిగతా3లో

# ప్రజలకు ఉచిత వైద్య సేవలు

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ముందుకు రావాలని
- ప్రైవేట్ ఆసుపత్రులకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కీలక సూచన
- క్యాన్సర్ నివారణకు 4 కోట్ల మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు..
- అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రభుత్వం ఉచితంగా అందించే ఏర్పాటు




**విజయవాడ**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ముందుకు రావాలని ప్రైవేట్ ఆసుపత్రులకు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు రూ. 25 లక్షల మేర వైద్య సహాయాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. వైద్యానికి 6.5 శాతం బడ్జెట్‌లో నిధుల పెంచి రూ.18,500 కోట్లు కేటాయించారన్నారు. - మిగతా3లో




## ఏరో ఇండియా'లో 'ఏఎంసీఏ' విమానం


- ఆవిష్కరించనున్న రాజ్‌నాథ్‌సింగ్
- తమ వైమానిక శక్తి సామర్థ్యాలను ప్రదర్శించనున్న 60 దేశాలు
- ఏరో ఇండియాలో హైదరాబాద్‌కు చెందిన రక్షణ రంగ కంపనీ వెమ్ టెక్నాలజీస్

# చంద్రబాబు కొత్త పల్లవి.. గతం గుర్తుందా?



**కాకినాడ జిల్లా:** అధికార మార్పిడి రాజకీయాల్లో సహజమని.. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్టేట్‌మెంట్ ఆశ్చర్యం కలిగించిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతం చంద్రబాబుకు గుర్తుకు రాదా?.. కేజ్రీవాల్ ఓడిపోగానే చంద్రబాబు కొత్త పల్లవి, కొత్త కీర్తనలు పాడటం మొదలు పెట్టాడంటూ దుయ్యబట్టారు.
"మోదీ రైట్ టైం రైట్ లీడర్ షిప్ అని మోదీని చంద్రబాబు ఎప్పుడు గుర్తించారు. చంద్రబాబే పెద్ద దిక్సూచి అని గతంలో కేజ్రీవాల్ కీర్తించారు. మోదీ సరైనా నాయకుడు కాదని 2017, 18, 19లో చెప్పింది చంద్రబాబే. మోదీ డిక్టేటర్ అని.. అలాంటి మోదీని తలదన్నుతున్నాని చంద్రబాబు చెప్పాడు. అవినీతి కుడితిలో మోదీ పడి విలవిల లాడుతున్నాడని చంద్రబాబు అన్నారు. మోదీ మీద చంద్రబాబు చేసిన వాఖ్యలన్ని రికార్డ్ కాబడినవే" అని కన్నబాబు గుర్తు చేశారు.
"మోదీని నమ్మి మోసపోయామని చంద్రబాబు అన్నారు. మోదీ హటావో.. దేశ్ బచావో అని ఐదేళ్ల క్రిందట విమర్శించారు. రాజకీయ అవసరాల కోసం ఊసరవెల్లిని మించిపోతారు. చంద్రబాబు. చంద్రబాబుకు మద్దతు ఇచ్చే మీడియా ఉంది. అందుకే ఆయన ఆటలు సాగుతున్నాయి. సంక్షేమ ఇస్తున్నామని బటన్ నొక్కితే ప్రజలు విశ్వసించడం లేదని చంద్రబాబు చెప్పారు. సంపద సృష్టితో సంక్షేమం ఇవ్వాలని చెప్పారు. ఏపీ, ఢిల్లీలో ఉచితాలు ఫెల్యూర్ అయ్యాయని అన్నారు. ఉచితాలు ఫెల్యూర్ అయితే.. సూపర్ సిక్స్ ఇస్తానని ఏ రకమైన హామీలు చంద్రబాబు ఇచ్చారు. ఏరు దాటే దాకా ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న అని విధంగా చంద్రబాబు తీరు ఉంది" అని కన్నబాబు దుయ్యబట్టారు.
"సంక్షేమం ముఖ్యం కాదు రాష్ట్ర గ్రోత్‌ను పెంచడం అని తనకి నచ్చినట్లు పాలన చేస్తానని చెబుతున్నాడు. సంక్షేమం తన ప్రాముఖ్యత కాదని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఎందుకు చెప్పలేదు? పచ్చిగా తన హామీలను తుంగలోకి తొక్కడానికి చంద్రబాబు గ్రౌండ్ సిద్ధం చేసుకుంటున్నాడు. ప్రజల మైండ్‌ను సెట్ చేస్తున్నాడు. ఆడిన ఆబద్ధం ఆడకుండా. ఎంత కాలం విశ్వసనీయత లేకుండా పాలన చేస్తారు. సంపద సృష్టి కర్త ఈ ఎనిమిది నెలలో ఏం చేశారు?. ఎవరి కోసం సంపద సృష్టి చేశారు. తన వాళ్లు.. పార్టీ నాయకుల కోసం చంద్రబాబు సంపద సృష్టిస్తున్నారు. పేకాట క్లబ్‌ల కోసం కూటమి నేతల మధ్య గొడవలు జరుగుతున్నాయి. చివరికి బూడిద కోసం కూడా కూటమి నేతల మధ్య గొడవలు జరిగాయి.
..విద్యుత్ ఛార్జీలు రూ.15 వేలకోట్లు సంపద సృష్టి అనుకోవాలా?. ఉచిత ఇసుక ద్వారా ఎవరేవరికి సంపద సృష్టి జరుగుతుందో తెలుసుకోండి. చంద్రబాబు ఎప్పటికప్పుడు మనస్సు మార్చుకుంటారా?. కేంద్రం ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీ ఏమైంది?. 2019లో ప్రత్యేక హోదా కోసం ఉద్యమించారు. దానికి కట్టుబడి ముందుకు వెళ్తారా?. విభజన చట్టంలో హామీలు ఎంత వరకు వచ్చాయి?. ప్రజల ఎకౌంట్‌లో డబ్బులు వేయనని చంద్రబాబు చెబుతున్నట్లు ఉంది.
కొన్ని పెద్ద శాఖలకు ఎక్కువ ఫైల్స్ వస్తాయి. అలాగే చిన్న శాఖలకు తక్కువ ఫైల్స్ వస్తాయి. మంత్రుల ర్యాంకుల విషయంలో అందరిని ఒక గాడిన పెట్టడం సరికాదు. ఆర్థిక శాఖకు 24 ఇచ్చారంటా.. మీ పాలనలో ఆర్థిక పరిస్థితి బాగోలేదనేగా?. ర్యాంకుల కోసం కూటమి నేతల మధ్య విబేధాల నెలకొన్నాయి. మీ ర్యాంకులకు పాస్ మార్కులు కూడా రాలేదు. అమరావతి కోసం కలలు కనడం తప్పా... మీరు చేసింది ఏమిటీ?. చంద్రన్న పగ.. చంద్రన్న దగా ఈ రాష్ట్రంలో అమలు అవుతున్నాయి" కన్నబాబు దుయ్యబట్టారు.

# ఏపీలో మరో దారుణం.. ఏడో తరగతి విద్యార్థినిపై.. బాబోయ్..



**నెల్లూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరస అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో ఇంజినీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం ఘటన వెలుగు చూసిన గంటల వ్యవధిలోనే మరో దారుణం వెలుగు చూసింది. నెల్లూరులోని ఓ శిశుమందిర్‌లో ఏడో తరగతి చిన్నారిపై వ్యాన్ డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. రోజూ చిన్నారిని బెదిరిస్తూ పలుమార్లు లైంగిక దాడికి ఒడికట్టాడు కామాంధుడు. ఎవరికైనా చెప్తే చంపేస్తానంటూ బెదిరించేవాడు. విద్యార్థిని కడుపునొప్పితో తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు ప్రశ్నించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వ్యాన్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలంటూ బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. కాగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఇదే పాఠశాలలో గతంలోనూ పలువురు విద్యార్థినిలు లైంగిక వేధింపులకు గురయ్యారని ఆరోపణలు వస్తున్నాయి. వరస సంఘటనలతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇంజినీరింగ్ విద్యార్థినిపై..**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో ఇంజినీరింగ్ విద్యార్థిపై అత్యాచారం జరిగిన సంగతి తెలిసిందే. పరిటాలలో పెయింటింగ్ పనిచేస్తున్న షేక్ హుస్సేన్ ప్రేమ పేరిట బీటెక్ విద్యార్థినిని లోబర్చుకున్నాడు. తన స్నేహితుడు సిద్దు ఉంటున్న రూమ్‌లో ఆమెను ఉంచి హుస్సేన్ బయటకు వెళ్లిపోయాడు. అతను బయటికి వెళ్లిపోయిన తర్వాత సిద్దు సదరు యువతిపై అత్యాచారం చేశాడు. అలాగే న్యూ ఫొటోలు తీసి అతని స్నేహితులకు చూపించాడు. ఆమెపై పలుమార్లు బెదిరింపులకు దిగాడు. సిద్దు వేధింపులు తాళలేక విద్యార్థిని కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఘటనపై సీరియస్ అయిన పోలీసులు ఏ-1గా సిద్దు, ఏ-2గా హుస్సేన్, ఏ-3గా ప్రభుదాస్ పేర్కొంటూ కేసు నమోదు చేశారు. నిందితుడు సిద్దుని అదుపులోకి తీసుకున్నారు.

# జనసేన కిరణ్ రాయల్ లీలలు.. వెలుగులోకి మరో సంచలన వీడియో



**తిరుపతి:** తిరుపతి జనసేన పార్టీ ఇన్‌చార్జి కిరణ్ రాయల్ చీకటి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. కిరణ్ రాయల్ మోసాన్ని వివరిస్తూ ఓ మహిళ విడుదల చేసిన వీడియో కలకలం రేపిన సంగతి తెలిసిందే.. కిరణ్‌రాయల్ తనను బెదిరించి.. రూ.కోటికిపైగా నగదు, 25 సవర్ల బంగారం కాజేసి ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేశాడని.. అందుకే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ లక్ష్మి అనే మహిళ మాట్లాడిన వీడియో వైరల్‌గా మారింది. తాజాగా కిరణ్ రాయల్ మరో వీడియో వెలుగులోకి వచ్చింది. బాధిత మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో సంచలనంగా మారింది.

**కిరణ్ రాయల్ ఇంటిని ముట్టడించిన మహిళలు**

జనసేన ఇంచార్జీ కిరణ్ రాయల్ ఇంటిని మహిళలు ముట్టడించారు. మహిళను మోసం చేసిన కిరణ్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. దీంతో మహిళలను పోలీసులు అడ్డుకున్నారు. గొడవ చేస్తే మిమ్మల్ని అరెస్టు చేస్తామంటూ పోలీసులు బెదిరించారు. బాధితురాలి న్యాయం జరిగే వరకు కదిలేదని.. మహిళలు మండిపడ్డారు. మహిళలకు రక్షణ కల్పిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు మెదపటం లేదంటూ ప్రశ్నిస్తూ.. ఇదేనా మీరు రక్షణ కల్పించేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సమగ్ర విచారణ జరిపించాలి**

జనసేన నేత కిరణ్ రాయల్‌పై మహిళా సంఘాలు మండిపడుతున్నారు. మహిళను మోసం చేసిన ఘటనలో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఐద్వా తిరుపతి జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి మాట్లాడుతూ.. బాధిత మహిళకు న్యాయం చేయాలి. పవన్ కళ్యాణ్ ఈ అంశంపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలన్నారు. పార్టీ నాయకుడు కాబట్టి చర్యలు తీసుకోమంటే చూస్తూ ఊరుకోం. కిరణ్ రాయల్ తప్పు ఉందని విచారణలో తేలితే ఆందోళన చేపడతాం. బాధిత మహిళకి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని ఆమె తెలిపారు. మరోవైపు, కిరణ్ రాయల్ నీచుడు.. రాజకీయ ప్రతినిధిగా అనర్హుడు అంటూ వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు మండిపడుతున్నారు. మాయమాటలతో మహిళలను మోసం చేస్తున్నాడు. కిరణ్ రాయల్‌ను జనసేన నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

# చంద్రబాబుకు జగన్ భయం పట్టుకుంది'




**తాడేపల్లి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడకు వెళ్లినా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నామస్మరణే చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు విమర్శించారు. దావోస్‌కు వెళ్లినా, ఢిల్లీ వెళ్లినా చివరికి వారి పార్టీ మీటింగ్ పెట్టుకున్నా జగన్ పేరు తలవకుండా చంద్రబాబు ఉండలేకపోతున్నారన్నారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబుకు జగన్ భయం పట్టుకుందనే విషయం అర్థమవుతుందని టీజేఆర్ సుధాకర్ బాబు స్పష్టం చేశారు. ' జగన్ పేరు ఎత్తకుండా చంద్రబాబుకు ఒక్క పూట కూడా గడవటం లేదు. మేనిఫెస్టోని మనీ ఫెస్టోగా మార్చారు. సూపర్ సిక్స్‌కి మాది హామీ అని జనసేన, బీజేపీ చెప్పాయి. ఇప్పుడు అసలు సంక్షేమ పథకాలు వద్దంటున్నారు. పైగా సంక్షేమం పేరు ఎత్తితే విసుగు పుడుతోందని అంటున్నారు. జనాన్ని చంద్రబాబు నిలువునా మోసం చేస్తున్నారు. చంద్రబాబు ఏనాడూ మాట మీద నిలబడలేదు. సంక్షేమ పథకాలు విసుగు పుట్టిస్తే మరి ఇస్తామని ఎందుకు ప్రకటించారు? , జగన్ పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తే సైకో అన్నారు. మోదీకి వ్యతిరేకంగా చంద్రబాబు ఢిల్లో ధర్నాలు చేశారు. మళ్ళీ అదే మోదీతో జతకట్టారు. కాంగ్రెస్ పార్టీతో జతగట్టి, తర్వాత విడిపోయారు కమ్యూనిస్టులతోనూ పొత్తు పెట్టుకొని వదిలేశారు. ఇలా తన అవకాశవాదాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు. అసెంబ్లీలో ప్రశ్నిస్తారేమోనని కనీసం మైకు కూడా ఇవ్వటం లేదు. జగన్‌పై రోజూ విషం కక్కే రఘురామకృష్ణంరాజుని డిప్యూటీ స్పీకర్ గా నియమిస్తే ఆ అసెంబ్లీ ఎలా జరుగుతుంది?, లక్షా 45 వేల కోట్ల అప్పులు చేసి ఆ డబ్బును ఏం చేశారు?, సూపర్ సిక్స్ హామీలు ఇవ్వకపోవడం దగాకోరుతనం' ధ్వజమెత్తారు టీజేఆర్ సుధాకర్‌బాబు.

## జీఎస్టీలో కనిపించని వెలుగులు

-మొదటిపేజీ తరువాయి

అదే మన పొరుగు రాష్ట్రం తమిళనాడు అయితే ఏకంగా 20 శాతం వృద్ధితో జీఎస్టీ ఆదాయం రూ.9,606 కోట్ల నుంచి రూ.11,496 కోట్లకు చేరింది. తెలంగాణ 10 శాతం, కర్ణాటక 8 శాతం, కేరళ 8 శాతం, ఒడిషా 7 శాతం చొప్పున వృద్ధి రేటు నమోదు చేస్తే పెద్ద రాష్ట్రాల్లో ఒక్క ఆంధ్రప్రదేశ్ ఆదాయం మాత్రమే స్థిరంగా ఉంది. ఇదే సమయంలో దేశ వ్యాప్తంగా జీఎస్టీ ఆదాయం 10.04 శాతం పెరిగింది.

**జనవరిలో ముఖ్య రాష్ట్రాల జీఎస్టీ పెరుగుదల**

ఏప్రిల్%–%జనవరి అదే తీరు

ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జనవరి వరకు పది నెలల కాలంలో రాష్ట్ర జీఎస్టీ ఆదాయం నేల చూపులు చూస్తోంది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు జీఎస్టీ ఆదాయంలో వృద్ధి రేటును నమోదు చేస్తుంటే ఒక్క ఏపీలో మాత్రమే వృద్ధి నమోదు అంతంత మాత్రంగా ఉంది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్%–%జనవరి మధ్య కాలంలో రాష్ట్ర జీఎస్టీ ఆదాయం కేవలం 1.2 శాతం వృద్ధితో రూ.36,975 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇదే సమయంలో వెనుకబడిన బీహార్ రాష్ట్ర జీఎస్టీ ఆదాయం 9.9 శాతం పెరిగి రూ.15,965 కోట్లకు చేరింది. దే సమయంలో కర్ణాటక 10.5 శాతం, తమిళనాడు 8, తెలంగాణ 6 శాతం వృద్ధితో దేశ వ్యాప్తంగా 10.1 శాతం వృద్ధి నమోదయ్యింది. జీఎస్టీ వచ్చినప్పటి నుంచి దేశ సగటు వృద్ధి రేటు కంటే ఏపీ వృద్ధిరేటు అధికంగా ఉంటూ వచ్చేదని, కానీ తొలిసారిగా ఈ ఏడాది దానికి భిన్నంగా తిరోగమన దిశలో పయనిస్తోందని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. గత ఐదేళ్లు కొనసాగిన సంక్షేమ పథకాలను చంద్రబాబు ప్రభుత్వం అటకెక్కించడం, కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం తప్ప అభివృద్ధిపై దృష్టి సారించక పోవడంతో ప్రజల కొనుగోలు శక్తి పూర్తిగా పడిపోయింది. అందువల్లే పండుగల నెలలైనప్పటికీ నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో జీఎస్టీ ఆదాయం క్షీణించిందని అధికారులు పేర్కొంటున్నారు. సంపద సృష్టించి పేదలకు పంచుతానని, అందరినీ లక్షాధికారులను చేస్తానని ఎన్నికల ముందుచెప్పిన సీఎం చంద్రబాబుకు వాస్తవం బోధ పడుతున్నట్లు తెలుస్తోంది. అందువల్లే 'సంపద సృష్టించే సలహా ఉంటే నా చెవిలో చెప్పు తమ్ముడూ' అనే పరిస్థితికి దిగజారిపోయాడని, సంపద సృష్టించిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేస్తానంటూ కొత్త రాగం తీస్తున్నాడంటూ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలు నిలిచి పోయాయని, చివరికి ఉద్యోగుల జీతాల కోసం మంగళవారం రిజర్వ్ బ్యాంకు అప్పు కోసం ఎదురు చూసే పరిస్థితికి తీసుకొచ్చారంటూ విమర్శిస్తున్నారు.

## ప్రజలకు ఉచిత వైద్య సేవలు

-మొదటిపేజీ తరువాయి

అలాగే వైద్యానికి 12 శాతం నిధులను బడ్జెట్‌లో కేంద్రం పెంచిందని వివరించారు. ఆదివారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ మాట్లడుతూ.. క్యాన్సర్ నివారణకు 4 కోట్ల మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు.. ప్రభుత్వాసుపత్రులలో అందుతున్నాయన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించాలన్నారు. క్యాన్సర్ పరీక్షలు.. తొలి దశలోనే చేసుకోవాలని మహిళలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. క్యాన్సర్‌ను 63 శాతం నివారణ చేయవచ్చని చెప్పారు.
గుండె జబ్బులకు రూ. 45 వేల విలువైన ఇంజక్షన్‌ను రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రభుత్వం ఉచితంగా అందించే ఏర్పాటు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇక కంటి జబ్బులున్న విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు ప్రభుత్వ వైద్యులు నిర్వహిస్తున్నారన్నారు.

## స్వయం పరిపాలనకు ఆ గ్రామమే నిదర్శనం

-మొదటిపేజీ తరువాయి


పంచాయతీ నిధులను దుర్వినియోగం చేయడం ద్వారా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆయన మండిపడ్డారు. దీని వల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని పవన్ ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని చెప్పుకొచ్చారు. అందులో భాగంగానే గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ, నిర్ణయాధికారం కల్పించిందని చెప్పుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. 15వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీలకు నిధులు విడుదల చేసిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటూ పశ్చిమ గోదావరి జిల్లా విస్సా కోడేరు గ్రామం ఇప్పుడు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలైన రూ.10 లక్షలతో తాగునీటి సమస్యకు గ్రామ పంచాయతీనే పరిష్కారం చూపిందని పవన్ తెలిపారు. ఆర్థిక సంఘం నిధులతో రెండు ఫిల్టర్ బెడ్లు, నిరుపయోగంగా ఉన్న నీటిశుద్ధి కేంద్రాన్ని గ్రామస్థులే మరమ్మతు చేసుకున్నారని, అలాగే నూతన పైప్ లైన్లు వేయడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కారం చూపుకున్నారని ప్రశంసించారు. గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసిన విస్సా కోడేరు పంచాయతీని, గ్రామ ప్రజలందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పవన్ చెప్పారు. అలాగే ఈ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ రాజ్, నీటి సరఫరా శాఖ అధికారులకు ప్రత్యేక అభినందనలు చెబుతున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలియజేశారు.

## బడ్జెట్‌పై కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

కర్మయోగి, జీఎస్డీపీలపై చర్చించనున్నారు. రెండో సెషన్‌లో కేంద్ర బడ్జెట్, త్వరలో ప్రవేశ పెట్టే ఏపీ బడ్జెట్, శాఖల వారీగా ప్రగతి మేనిఫెస్టో అమలు, స్వర్ణాంధ్ర 2047 పై చర్చ జరగనుంది. దీనిపై 10వ తేదీ మధ్యాహ్నం లోగా సెక్రటరీలు తమ డిపార్ట్?మెంట్?కు సంబంధించి రెండు ప్రెజెంటేషన్స్ పంపాలని సీఎంఓ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలు గుర్తించి అందుకనుగుణంగా కార్యదర్శులు తమ ప్రెజెంటేషన్ 15 నిమిషాలు ఉండేలా తయారు చేసుకోవాలని సీఎస్ ఆదేశాలిచ్చారు.

## జగన్ మానసిక స్థితి బాగోలేదు.. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు విసుర్లు



విశాఖపట్న మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2.0 అంటూ ఊహల్లో విహరిస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సెటైర్లు గుప్పించారు. జగన్ మానసిక సమస్యతో బాధపడుతున్నారని విమర్శించారు. విశాఖపట్నంలోని బీజేపీ కార్యాలయంలో విష్ణుకుమార్ రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మీడియాతో మాట్లాడుతూ...వైఎస్ జగన్ వైసీపీకి , అధ్యక్షులుగా ఉన్నంతకాలం కూటమికి భయం లేదని విష్ణుకుమార్ రాజు అన్నారు. కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఏపీలో జగన్, ఉన్నంతవరకు.. ఇక్కడ కూటమికి, అక్కడ బీజేపీకి ఎలాంటి ఢోకా లేదని చెప్పారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ మాటలు సినిమాల్లో సరిపోతాయని.. నిజ జీవితంలో ఇలాంటి మాటలు సూట్ కావని చెప్పారు. అసభ్యంగా మాట్లాడే మంత్రులను కూటమి పార్టీల్లోకి ఎప్పుడూ తీసుకోమని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం.. రిషికొండ ప్యాలెస్‌లో ఒక హైకోర్టు బెంచ్ పెడితే మంచిదని సలహా ఇచ్చారు. భవిష్యత్తులో కూటమికి విజయాలే వస్తాయని.. వైసీపీ ఇంకా

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## వీడ్కోలు చెప్పుకున్న రెయిన్‌బో విద్యార్థులు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 9)
పదో తరగతికి వీడ్కోలు చెప్పుకున్నారు రెయిన్‌బో విద్యార్థులు. తమ విద్యాభ్యాసంలో జరిగిన తీపి, చేదుల కలయికల జ్ఞాపకాలను మనసు గదిలో పదిల పరుచుకుంటు హైస్కూలు గేటు దాటారు. ఆ స్నేహ పూరితంగా మలిగిన యాజమాన్యం, అధ్యాపకులను వీడుతున్న దశ్యాన్ని షణ్ముఖ వెలుగు కెమెరా క్లిక్‌మనిపించింది.

# జిల్లా అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### జిల్లా పరిషత్ సమావేశంలో మంత్రులు గొట్టిపాటి, డోలా






(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఫిబ్రవరి 9)
జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ఈ దిశగా సమన్వయంతో ముందుకు వెళుతుందని అన్నారు. ఆదివారం పాత జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. మంత్రి స్వామితో పాటు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జడ్పీ సిఈఓ బి చిరంజీవి పాల్గొన్నారు. అజెండాలోని అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి శ్రీ బాల వీరాంజనేయ స్వామి మీడియాతో మాట్లాడుతూ విద్య, రహదారులు-భవనాలు , సంక్షేమం, పౌరసరఫరాలు, విద్యుత్ శాఖ కు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించిన తీరును వివరించారు. విద్య విధానంలో దేశానికే మోడల్ గా ఆంధ్రప్రదేశ్ గెలిచేలా మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ దృష్టి సారించారని చెప్పారు. ఈ దిశగా నిపుణులతోనూ, ప్రజా ప్రతినిధులతోనూ ప్రత్యేకంగా చర్చిస్తున్నట్లు తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ప్రకాశం జిల్లాకు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతుల కోసం రూ.17 కోట్లను మంజూరు చేశామన్నారు. గత ప్రభుత్వం సరిగా దృష్టి సారించక పోవటం వలన కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, వాటిని రప్పించడంపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. గత రెండు రోజులుగా ఢిల్లీలో కేంద్ర మంత్రితో ఆయా అంశాలపై చర్చించినట్లు చెప్పారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఎవరైనా ట్యాంకర్ల ద్వారా నీళ్లు సరఫరా చేయకుండా దొంగ లెక్కలు చెప్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని , అదే సమయంలో అభివృద్ధి ఈ విషయంలోనూ రాజీ పడబోమని స్వామి స్పష్టం చేశారు. గౌరవ జడ్పిటిసిలు, ఎంపీపీలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశ నిర్దేశం చేసామన్నారు. గత సమావేశంలో వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను కూడా అధికారులు తెలియజేసినట్లు మంత్రి చెప్పారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హాస్టల్ మరమ్మతులు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. రోడ్ల మరమ్మతులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపైనా చర్చించామన్నారు. కొన్నిచోట్ల ప్రోటోకాల్ సమస్య ఎదుర్కొన్నట్లు కొందరు సభ్యులు చెప్పారని, అలాంటి పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.

**అపోహలు వద్దు**

పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై ఎలాంటి అపోహలు వద్దని మంత్రి స్వామి చెప్పారు. స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకున్నాక ఫౌండేషన్, ప్రైమరీ మోడల్, మోడల్ స్కూల్, హై స్కూల్ ఏర్పాటు, కొనసాగింపు విషయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. పంచాయతీకి కేవలం ఒకటి మాత్రమే మోడల్ స్కూలు ఉంటుందనే అపోహ వద్దన్నారు. కనీసం ఒకటి ఉండాలనేది నిబంధన అని వివరించారు. అవసరాన్ని బట్టి ఒకటి కంటే ఎక్కువ మోడల్ స్కూల్స్ ఏర్పాటు విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. విద్యపై తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, సింగరాయకొండ లో గతంలో మూతబడిన పాఠశాలను తిరిగి తెరిపించానని చెప్పారు. స్కూల్స్ లో డిజిటలైజేషన్ కొనసాగుతుందని అన్నారు. ఆయా పాఠశాలల్లో ఇంటర్నెట్, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంచాలని, నాడు - నేడు పథకం కింద గతంలో చేపట్టిన పనుల్లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేయాలని అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నాడు - నేడు పనుల్లో అవకతవకల పైనా విచారణ చేయించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో స్కూల్స్లో పెట్టిన ఆర్వో ప్లాంట్ లు పనిచేయటం లేదన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ కరేడులో బి. సి బాలికలకు హాస్టల్ నిర్మాణాన్ని పూర్తి చేయలని కోరారు. (తరువాయి 4లో...)

## సిద్దెనపాలెం గ్రామం అక్రమ ఆన్‌లైన్ పై విచారణ

### గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్న తహసీల్దార్ చిరంజీవి



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 9)
పుల్లలచెరువు మండలం ఐటీవరం రెవిన్యూ పరిధిలోని 296 సర్వే నెంబర్ మండల ఎఫ్.ఏ.సి తహసీల్దార్ కె చిరంజీవి ఆదివారం విచారణ చేపట్టారు. సిద్దినపాలెం గ్రామ సర్వే నెంబర్ 296 సర్వే నెంబర్‌లోని ఎకరాలు 8.32 సెంట్ల భూమిని అదే గ్రామానికి చెందిన గడ్డం సుబ్బయ్య, కొల్లి వీరబ్రహ్మయ్య తమ పేర్లతో మోసపూరితంగా ఆన్లైన్ చేయించుకొని ఎర్రగొండపాలెంలోని సహకార బ్యాంకులో రుణం పొందారు. ఈ విషయం పై గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో గడ్డం సుబ్బయ్య పై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించిన విషయం విదితమే. అక్రమ ఆన్‌లైన్ చేసిన విఆర్వో, డిప్యూటీ తహసిల్దర్, తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. సదరు విషయం పై వెంటనే విచారణ చేసి పూర్తి నివేదికను 9వ తేదీ లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఎఫ్ఏసీ తహసీల్దార్ చిరంజీవిని ఆదేశించారు. దీంతో సర్వే నెంబర్ 296 పై తహసీల్దార్ చిరంజీవి రెవిన్యూ సిబ్బందితో ఆదివారం విచారణ చేపట్టారు. విచారణ రిపోర్టును జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తహసీల్దార్ చిరంజీవి తెలిపారు.



### మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

## మెగా వైద్యశిబిరం

### 190 మంది రోగులకు వైద్యసేవలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 9)
మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో పొదిలి ఎస్ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా శిబిరంలో ఎయిమ్స్ వైద్యులు సేవలందించారు. డాక్టర్ వి నీరజ, డాక్టర్ బి రామలింగేశ్వరరావు, డాక్టర్ బి వి రమణారెడ్డి, డాక్టర్ పి విజయేంద్ర, డాక్టర్ పి బ్రహ్మారెడ్డిల వైద్య బృందం వివిధ రకాల వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో 190 మంది రోగులు వైద్య సేవలు పొందారు. (తరువాయి 4లో...)



### మాదక ద్రవ్యాలకు బానిసై

# బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

### హెల్మెట్ రక్షణ కవచం

### ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలి

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)
క్యాన్సర్, మత్తు పదార్థాల నియంత్రణ పై రైజ్ కృష్ణసాయి ఇంజినీరింగ్ కళాశాల, టెక్ బుల్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన మారథాన్ 5 కే రన్ 2025ను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఒంగోలు మినీ స్టేడియం వద్ద 5 కే రన్ ప్రారంభించారు. ఈ 5 కేరన్ లో యువత, ప్రజలు ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ పరుగు మినీ స్టేడియం నుండి ప్రారంభమై మిరియాలపాలెం వద్ద యూ టర్న్ తీసుకుని తిరిగి మినీ స్టేడియం వద్ద ముగిసింది. ఈ పరుగులో విజేతలుగా నిలిచిన పురుషులు, మహిళలు మొదటి బహుమతి రూ.20,000, రెండవ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి రూ.10,000లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి యన్ విజయకుమార్ లు అందచేశారు. రైజ్ కాలేజీ, భరత్, టెక్ బెల్స్ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, రైజ్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శిద్ధా హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా (తరువాయి 4లో...)






# జిల్లా అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి










**పెండింగ్ రోడ్ల నిర్మాణం పై దృష్టి**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పూర్తికాని రోడ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రులు రవికుమార్, స్వామి ఆదేశించారు. బెంగళూరు - విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం లో భాగంగా హెవీ వెహికల్స్ తిరగటం వలన అంతర్గత రోడ్లు దెబ్బతింటున్నాయని చెప్పారు. దీనిపై మంత్రి రవికుమార్ స్పందిస్తూ పరిమితికి మించి లోడుతో వెళ్లకుండా చూడాలని, అదేవిధంగా హెవీ వెహికల్స్ వెళ్లేందుకు నిర్దిష్టంగా కొన్ని మార్గాలను గుర్తించి ఆ రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా సదరు కాంట్రాక్టు సంస్థకు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు చెప్పారు. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం , పుల్లలచెరువు వెళ్లే రోడ్లు కూడా అధ్వానంగా ఉన్నాయని, ఈ నిర్మాణ పనుల పైనా దృష్టి పెట్టాలని కోరారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ కిమ్స్ ఆసుపత్రి నుంచి ఒంగోలు నగరంలోకి వచ్చే మార్గంలో ప్యాచ్ హోల్స్ ఎక్కువగా ఉన్నాయని, వీటిని సత్వరమే పూడ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మ్యారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ మద్రిపూడి నుంచి పొదిలి వెళ్లే రోడ్డు కూడా దెబ్బతిందని, దీనివల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

**చరిత్రలో తొలిసారి**

సంక్షేమ హాస్టల్లో అభివృద్ధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి స్వామి తెలిపారు. చరిత్రలో ఎన్నడు లేని రీతిలో హాస్టళ్ళలో మరమ్మతులకు నిధులు మంజూరు చేశామన్నారు. జిల్లా మినరల్ ఫండ్స్ కూడా అవసరాన్ని బట్టి హాస్టల్లో నిర్మాణానికి వినియోగిస్తామని చెప్పారు. మరమ్మతులు చేస్తూనే అవసరమైనచోట దశలవారీగా కొత్త హాస్టల్లో నిర్మిస్తామన్నారు. వచ్చే సంవత్సరం నుంచి హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు బిపిటి బియ్యంతో భోజనం పెడతామన్నారు. సామాజిక తరగతితో సంబంధం లేకుండా సంక్షేమ హాస్టళ్ళలో అర్హులకు ప్రవేశం కల్పిస్తామని మంత్రి స్పష్టం చేశారు. గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ.ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ అల్లి నగర్ లోని బీసీ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని , సమీపంలోని పాఠశాలలో అదనపు తరగతి గదిలోకి విద్యార్థులను తరలించే విషయాన్ని పరిశీలించాలని కోరారు.

సంతనూతలపాడు శాసనసభ్యులు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టల్ నిర్మాణానికి మినరల్ ఫండ్స్ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

**సాంకేతిక సమస్యలకు పరిష్కారం**

దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందే విషయంలో లబ్ధిదారులకు సాంకేతిక సమస్యలు ఎదురైతే సత్వరమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి స్వామి అధికారులకు స్పష్టం చేశారు. దర్శి శాసనసభ్యులు మాట్లాడుతూ రేషన్ షాపుల నిర్వాహకులు తప్పు చేస్తే చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా అధికారులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెడుతున్నట్లు వ్యాఖ్యానించారు. ఇలాంటి ఉదంతాలపై దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

**సూర్య ఘర్ పై విస్తృత అవగాహన**

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి రవికుమార్ చెప్పారు. రైతులకు నిరంతరాయంగా తొమ్మిది గంటలు సరఫరా చేస్తున్నామన్నారు. ట్రాన్స్ఫార్మర్లను దొంగతనం చేస్తున్న వారితోపాటు వాటిని కొనుగోలు చేసే వారి పైనా కేసులు పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సూర్య ఘర్ పథకం లో భాగంగా సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి చెప్పారు. ఎర్రగొండపాలెంలోని గిరిజన ప్రాంతంలో విద్యుత్ సదుపాయం లేని 1700 నివాసాలపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికే 1000 గృహాలకు విద్యుత్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మిగతా గృహాలకు విద్యుత్ లైన్ వేయడానికి అటవీ శాఖ అనుమతులు లేనందున సౌర విద్యుత్ వినియోగాన్ని బ్యాటరీ బ్యాకప్ ద్వారా స్థానికులకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ పొరపాటు లేకపోయినప్పటికీ కరెంటు షాకుతో చనిపోయిన వారికి మానవతా దృక్పథంతో తమ ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం లో దెబ్బతిన్న విద్యుత్తు స్తంభాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయటానికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా గత నెల రెండో తేదీన జరిగిన జిల్లా ప్రజా పరిషత్ 7 స్థాయీ సంఘాల సమావేశంలో చేసిన తీర్మానాలను సర్వసభ్య సమావేశంలో ఆమోదించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా పరిషత్తుకు రూ.768,33,59,019 అంచనాతో బడ్జెట్ ప్రతిపాదనలను సీఈవో చిరంజీవి ప్రతిపాదించారు. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సవరించిన బడ్జెట్ కు కూడా ఈ సమావేశంలో ఆమోదం లభించింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎం మాల కొండయ్య, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వత్‌రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 9)

నెల్లూరులో వైసిపి నాయకులు కోవూరు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి సతీమణి విజయలక్ష్మి స్వర్గస్తులవడంతో విజయలక్ష్మి పార్థివ దేహానికి వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. విజయలక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని చంద్రశేఖర్ రెడ్డి ప్రార్థించారు. విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆకాంక్షించారు.

# క్విస్ విద్యాసంస్థల అధినేత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

## ఎన్ఎస్ కళ్యాణ్ చక్రవర్తి కి పుట్టినరోజు శుభాకాంక్షలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

క్విస్ విద్యాసంస్థల అధినేత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ఎస్ కళ్యాణ్ చక్రవర్తి పుట్టినరోజు సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు బిజెపి బాపట్ల ఇంచార్జ్ పివి కృష్ణారెడ్డి, డి శివాజీ యాదవ్, బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.

# సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 9)

కేంద్ర హెూం శాఖ మంత్రిని కలిసి రాష్ట్ర సమస్యల పై, సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలని భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ కోరారు. ఈ నేపథ్యంలో 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు వారికి ధన్యవాదాలు తెలిపారు.



# మాదక ద్రవ్యాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు





ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ నిషేధిత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దని, డ్రగ్స్, గంజాయి, తదితర మాదకద్రవ్యాలకు బానిసలై కొంత మంది యువత తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, క్షణకాలం సంతోషం కోసం నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకోవద్దన్నారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తుపెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటూ జిల్లాకు మంచిపేరు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అన్నారు. అక్రమంగా మాదకద్రవ్యాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్యాన్సర్, వ్యాధి నిర్మూలన కొరకు ప్రజలందరూ అవగాహన కలిగి ఉండి, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలియచేసినారు. క్యాన్సర్ ముఖ్యంగా ఆహారపు అలవాట్లు, జీవన విధానంలో మార్పుల వల్ల, మద్యపానం సేవించడం వలన, పొగాకు సంబంధిత ఉత్పత్తులను తినడం వలన ఎక్కువ శాతం మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, మహిళలు ఎక్కువగా బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడుతున్నారని, ముందస్తు అవగాహనతో క్యాన్సర్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చునని, క్యాన్సర్ తొలినాళ్లలో గుర్తించి తగు చికిత్స తీసుకుంటే సులువుగా కాన్సర్ ను జయించ వచ్చునని , తగిన జాగ్రత్తలు పాటించి పౌష్టికాహారం తీసుకుంటూ వ్యాయామాలను ఆచరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాణాలకు రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్ ధరించి బైక్ లపై ప్రయాణించడం వల్ల ప్రమాదాలలోని మరణాలను తప్పించవచ్చన్నారు. టూ వీలర్ ప్రమాదాల నియంత్రణకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎంతోమంది యువత రోడ్డు ప్రమాదాల బారిన పది ప్రాణాలు పోగొట్టుకుని వారి కుటుంబాలకు జీవితాంతం తీరని శోకం కలిగిస్తున్నారన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పోలీసుల కోసం కాదని ప్రజల కోసమే అని విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, ప్రాణాలు విలువైనవని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ రన్‌లో పాల్గొన్న యువతి, యువకులు ప్రజలకు క్యాన్సర్, మత్తు పదార్థాల నియంత్రణ, హెల్మెట్ పై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ శ్రీకాంత్, తాలూకా సిఐ అజయ్ కుమార్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం




రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని మానవత సేవా సంస్థ డైరెక్టర్ కాటూరి వెంకటనారాయణ బాబు, శ్రావణి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు సామంతపుడి నాగేశ్వరరావు, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు ఒంగోలుకు చెందిన రాజన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బీరం రాజమోహన్‌రెడ్డి అన్నదాన సౌకర్యం కల్పించారు. మానవతసేవా సంస్థ ద్వారా సమాజానికి సేవలందించాలని ప్రధాన లక్ష్యంతో మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు మానవతా సేవా సంస్థ పొదిలి చైర్మన్ మువ్వల పార్థసారధి, జిల్లా కన్వీనర్ కే యలమంద రెడ్డి, డైరెక్టర్ వెలిశెట్టి వెంకటేశ్వర్లు చెప్పారు. అనంతరం వైద్య సేవలు అందించిన వైద్యులను మానవతా సేవా సంస్థ తరఫున ఘనంగా సన్మానించారు. మానవతా సేవా సంస్థ నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ఆర్ఎంపి వైద్యులకు భాస్కర్‌రావు, ఇమాంసా, కే ఎల్ నారాయణలకు మానవత సేవా సంస్థ డైరెక్టర్లకు, సభ్యులకు, దాతలకు, స్వచ్ఛందంగా సేవలందించిన వాలంటీర్లకు మానవతా సేవా సంస్థ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ ప్రతినిధులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బండి అశోక్, రోటి యస్థాన్, కిరణ్మయి, టి వెంకట్రావు, రసూల్, యాసీన్, రఫీ, గునుపూడి చెంచు సుబ్బారావు (జీసీ), డి రామారావు, సుమంత్, సోమిశెట్టి చిరంజీవి, ఖాదర్ బాషా, బివి రెడ్డి, ఆవులూరి యలమంద, ఎద్దు నగేష్, నారాయణ బిఎస్ఎన్ఎల్, కృష్ణవేణి టైప్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ వెంకటేశ్వర్లు, సామి శ్రీనివాసులు, నాయుడు, గోశాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పబ్బిశెట్టి వెంకటేశ్వర్లు సంస్మరణ సభ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

స్థానిక ఒంగోలులోని మల్లయ్య లింగం భవనం(సి.పి.ఐ ఆఫీసు) ఆవరణలో ఆదివారం ఉదయం పది గంటలకు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖకవి,విశ్రాంత హిందీ అధ్యాపకులు,"సాహిత్యరత్న" పబ్బిశెట్టి వెంకటేశ్వర్లు సంస్మరణసభ జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సభకు కళామిత్రమండలి( తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే వయస్సుతో సంబంధం లేకుండా రచనలు చేయడం పెద్ద కష్టమేమీ కాదని నిరూపించిన వ్యక్తి పబ్బిశెట్టి వెంకటేశ్వర్లు అని గుర్తు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ వృత్తి రీత్యా హిందీ లెక్చరర్ అయినప్పటికీ చక్కటి తెలుగులో వసుధశతకం, పసిడి పలుకులు, వనగోపాలుడు (నాటిక), మానసబోధ, భక్తి గీతాలు, అమృత వాక్కులను పలు గ్రంథాలను రచించారని తెలిపారు.మరొక అతిథిగా పాల్గొన్న నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ అమ్మ భాష పట్ల మమతానురాగాలను చూపిస్తూ, దైవభక్తి, దేశభక్తి, మాతృభాషానురక్తి కలిగేలా రచనలు చేయడం ఆయన విశిష్టతని తెలిపారు. సహజకవి శనగపల్లి సుబ్బారావు మాట్లాడుతూ సమాజంలో తరిగి పోతున్న మానవతా విలువలను గురించి విద్యార్థులు తెలుసుకునేలా ఉండే రచనలు చేశారని చెప్పారు. బాల సాహితీవేత్త మద్దిరాల శ్రీనివాసులు, ఆళ్ళచెరువు సాంబశివరావులు, వి.యన్ సుబ్రమణ్యేశ్వర శర్మలు ఆయనతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య కోశాధికారి డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, ప్రముఖ కవి యువి రత్నం ,పోతుల పెదవీరనారాయణ, నూకతోటి శరత్ బాబు, తదితరులు ఆయన వ్యక్తిత్వం గురించి మాట్లాడారు. సభానంతరం నిర్వాహకులు, ఆయన సతీమణి పబ్బిశెట్టి సత్యవతి, మనవడు కార్తీక్ వారి కుటుంబసభ్యులు వివిధరంగాల్లో కృషి చేస్తున్న ప్రముఖులైన రాయపాటి ఆశీర్వాదం, నిమ్మల వెంకయ్య, పిన్ని వెంకటేశ్వర్లు, యం వి యస్ శాస్త్రి, మహతి తన్నీరు బాలాజీ, కప్పగంతు జయరామయ్య, ఆళ్ళ వెంకటేశ్వర్లు, నర్సింగోలు శ్రీనివాస ప్రసాద్, చల్లా నాగేశ్వరమ్మ, ఆదూరి మనోహర, జంధ్యాల కామేశ్వరి, పరాంకుశం కృష్ణవేణ, జి నాగేశ్వరరావు, మద్దిరాల సాంబశివరావు, షేక్ మగ్బుల్ అలీ, ఉప్పుటూరి మాధవరావు, బి శ్రీనివాసరావు, ఉబ్బా అశోక్ బాబు, కోడూరి నాగేంద్ర, నారాయణం రఘు ప్రదీప్, షేక్ సంధాని, బీరం అరుణ, బండారు సునీత, యన్ నాంచారమ్మలను ఘనంగా సత్కారించారు.

# మేధస్సును పెంచే చెస్ క్రీడను చిన్నతనంలోనే నేర్పించాలి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

### హైదరీ క్లబ్ లో రతన్ టాటా

### ప్రకాశం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

మేధస్సుకు పదును పెట్టే చెస్‌ను చిన్నతనం నుండి నేర్పించగలిగితే వారు భవిష్యత్తులో ప్రపంచ ఛాంపియన్‌లు ఎదిగే అవకాశం ఉందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. ఒంగోలు హైదరి క్లబ్ ఆవరణలో స్వర్గీయ రతన్ టాటా మెమోరియల్ ప్రకాశం జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రారంభించారు. ముందుగా చెస్ టేబుల్ పై పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం చెస్ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాకులను అభినందించారు. నిర్వాహకులు తరఫున ఎమ్మెల్యేను సత్కరించారు. దాదాపు 150 మంది చెన్నారం ఈ చెస్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరి క్లబ్ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోశాధికారి ఆంజనేయులు, బండారు మదన్, టోర్నమెంట్ నిర్వాహకులు జెకే రాజు, కందుల కోటి, వై శ్రీకాంత్, పూసపాటి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.





# బాలల సంక్షేమమే ధ్యేయంగా అందరం కృషి చేయాలి

## బంగారు బాల్యం కమిటీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 9)

బాలల సాధికారాతే లక్ష్యంగా ఎరువారి పల్లి లో బంగారు బాల్యం , మిషన్ శక్తి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. బాలల సంక్షేమమే ధ్యేయంగా అందరిలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత బంగారు బాల్యం కమిటీపై ఉందని ఎరువారిపల్లి గ్రామ సర్పంచ్ బంగారు బాల్యం కమిటీ చైర్మన్ వెంకటయ్య అన్నారు. గతంతో పోల్చుకుంటే చాలా వరకు బాల్య వివాహాలు, బాలకార్మికులు తగ్గిపోయాయని అన్నారు. ఈ దురాచారాలు పూర్తిగా లేకుండా పోవాలని, ప్రభుత్వం బాలల హక్కులు, సంరక్షణ,వారి అభివృద్ధి కోసం అమలు చేసే పథకాలను వారి దరి చేర్చేందుకు బంగారు బాల్యం ఉద్దేశం అని అందరం అంకితభావంతో పనిచేస్తున్నామని బాలలహక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని గ్రామ కార్యదర్శి పి. రవి కుమార్ అన్నారు.కార్యక్రమంలో బాలల హక్కులు, జనన నమోదు, బాల్య వివాహల నిర్మూలన, బాలకార్మికులను బడిబాట పట్టించుట తదితర అంశాలపై చర్చించడం జరిగింది.అనంతరం గ్రామములో 13 సంవత్సరాల అమ్మాయిని బాల్య వివాహంకు సిద్ధం చేయబోతున్న కుటుంబంకి కౌన్సిలింగ్ ఇచ్చి పెళ్లి కార్యక్రమం ఆపడం జరిగింది. ఈ సందర్భంగా బాల్య వివాహ నిషేధ చట్టం, పొక్సో చట్టం బాలకార్మిక చట్టం నిషేధం పై గంగ పాలెంలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో మహిళా పోలీస్ వి సుస్మిత, ఎఎన్ఎమ్ శ్రావణి, వివఓ అనూష, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ ముంతాజ్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, దేవమ్మ, కుమారి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి గెలుపు ఏకపక్షం కావాలి

## చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంపై కూటమి నాయకులకు జీవీ దిశానిర్దేశం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 9)

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి గెలుపు ఏకపక్షం కావడంలో ఎలాంటి సందేహం లేదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. యువతకు చేసింది చెప్పడం, నేతల మధ్య సమన్వయమే అందుకు కీలకమని గుర్తుంచుకోవాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, కూటమి నాయకుల సమన్వయంపై ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్ ఛార్జులతో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ శాతం ఓట్లు పోలయ్యేలా ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలసి ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. నియోజకవర్గంలోని 5 మండలాల్లో సుమారు 7,600 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, వాటిల్లో సింహభాగం కూటమి అభ్యర్థికే పడేలా కూటమి నాయకులు బాధ్యత తీసుకోవాలన్నారు. సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఓటరును పార్టీ శ్రేణులు నేరుగా కలవాలని, సోషల్ మీడియాను పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని, పట్టణ ప్రాంతాల్లో ఉండే పట్టభద్రులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీవీ సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాట్కెన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలన్నారు. ఏడేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు, ఉన్నత విద్యను గాడిన పెట్టేందుకు వీసీల నియామకం, రిక్రూట్‌మెంట్, తదితర అంశాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని జీవీ ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




# ఎయిడెడ్ ఉపాధ్యాయులకు శాశ్వత కౌన్సిలింగ్ నిర్వహించాలి

## టీచర్స్ గిల్డ్ డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

జీరో ఎన్రోల్ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు శాశ్వతంగా కౌన్సిలింగ్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లోకి సర్దుబాటు చేయాలని టీచర్స్ గిల్డ్ డిమాండ్ చేసింది. కంభం శ్రీ సత్యనారాయణ శ్రీనివాస ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఓ సూర్యనారాయణ పెండింగ్ జీతాల సమస్య పరిష్కరించాలని కోరారు. కొమరోలు మండలం గోపానపల్లి ఏబీఎం ఎయిడెడ్ ఉపాధ్యాయుడు డి ఆంజనేయులు జీతాల సమస్య పరిష్కరించాలన్నారు. చెరుకూరు ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఇద్దరు ఉపాధ్యాయుల 13 నెలల జీతాల సమస్య పరిష్కరించాలన్నారు. శ్రీ వివేకానంద ఓరియంటల్ ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఇద్దరు ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్ సమస్య పరిష్కరించాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే సంస్కృత తెలుగు హిందీ పి ఈ టి లకు పదోన్నతి కల్పించాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సమానంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, సమస్యలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడూరి వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు.

# రాంగ్‌రూట్‌లో ప్రయాణం చేయకండి

## ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు


(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

మద్దిపాడు మండలం వెల్లంపల్లి నుంచి రాంగ్ రూట్లో వచ్చే వాహనాలు వల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయని రాంగ్ రూట్లో ప్రయాణం చేయకండి ప్రాణాలను కాపాడుకోండి అని ప్రకాశం జిల్లా పోలీసులు ఫ్లెక్సీను ఏర్పాటు చేశారు. దగ్గర్లో ఉన్న సినిమా థియేటర్ ని చెక్ చేసిన ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు విజిట్ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాటించవలసిన నియమ నిబంధనలు గురించి తెలియజేశారు రాంగ్ రూట్లో వచ్చి ప్రాణాలు కోల్పోవద్దని, అలా వచ్చిన ఫైన్ వేసి, వాహనాలు సీజ్ చేస్తామని వాహనదారులను హెచ్చరించారు, మద్దిపాడు ఎస్సై శివరామయ్య తదితర సిబ్బంది ఉన్నారు

# జీసీజీటీఏ ఆంధ్రప్రదేశ్ నూతన కార్యవర్గం ఎన్నిక




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

ఒంగోలులోని దామచర్ల సక్కుబాయ్యమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం సాధారణ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 200 మందికి పైగా జీసీజీటీఏ లెక్చరర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జీసీజీటీఏ ఆంధ్రప్రదేశ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వారిలో అధ్యక్షుడు డాక్టర్ పి గోపాల నాయుడు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి, ఒంగోలు సహాయ అధ్యక్షుడు డాక్టర్ ఎం యు శేషయ్య, ఆర్థిక కార్యదర్శి డాక్టర్ కె నవీన, సంయుక్త కార్యదర్శి డాక్టర్ కె శ్రీనివాస్, మహిళా కార్యదర్శి డాక్టర్ పి సుజాత పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సమస్యలపై చర్చించడంతో పాటు, సంఘం భవిష్యత్ కార్యాచరణపై కూడా ప్రణాళిక రూపొందించారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలుకుతాం

**ఎమ్మెల్యే ఇంటూరి**
**నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం**
**నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కనెక్టివిటీ రోడ్లు నిర్మాణాన్ని కృషి**
**రూ.3.51 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,**
**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 9)**

కందుకూరు నియోజకవర్గంలో మౌళిక వసతుల కల్పన ,అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రిగా ఈ నెల 15 వ తేదిన కందుకూరు నియోజకవర్గం విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతన రోడ్ల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఉలవపాడు మండలం ఆత్మకూరు పంచాయతీలోని కుమ్మరిపాలెం రోడ్డు నుంచి ఉలవపాడు పంచాయతీలోని కొల్లూరు గ్రామం ఎస్సీ కాలనీ వరకు 50 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన బిటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొదటగా నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, అదేవిధంగా రెండో విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్న కనెక్టివిటీ రోడ్లను పూర్తి చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించామని దానిలో భాగంగానే ఈ నూతన బి.టి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు.

నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో రోడ్లు సైడ్ కాలువల ను ప్రాధాన్యత క్రమంలో తప్పకుండా నిర్మిస్తామని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024లో జరిగిన ఎన్నికల్లో చారిత్రిక తీర్పు ఇచ్చి గెలిపించారని దానికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎంతో ప్రయత్నం చేస్తున్నారని గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్నా క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమ అమలు చేస్తూనే మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధన తో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాదాల రవికుమార్, గోంది నరసింగరావు, సర్పంచ్ తుమ్మా కోటేశ్వరమ్మ, పోడపాటి మహేష్, సోమినేని కొండలరావు, మోదేపల్లి నారాయణ, వంకాయలపాటి మాల్యాద్రి, బెల్లం కృష్ణమోహన్, అమరనేని రాములు సర్పంచ్ నాళం గోవిందమ్మ మండలాల్లో అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## జూనియర్ ఫారెస్ట్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 9)**

మాచర్ల పట్టణంలోని జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం మాచర్ల రేంజ్ ఆఫీసర్ కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. సమావేశంలో భాగంగా ఏపీ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ గుంటూరు యూనిట్ ప్రెసిడెంట్ పి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ రేంజి సభ్యుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు. సిబ్బంది కొరత ఎక్కువగా ఉండటం వలన పని భారం పెరిగిందని సభ్యులందరూ వాపోయారు. సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చిందన్నారు. వైస్ ప్రెసిడెంట్ మోహన రాజు సెక్రటరీ, వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ షేక్. అమీర్ జానీ భాష ,ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకయ్య, ట్రెజరర్ పురుషోత్తం రాజు పాల్గొన్నారు.

## యు.ఎస్.ఎస్ ఫార్మా ఎనాలిస్టిక్స్‌ను నూతనంగా ప్రారంభించిన యాగంటి మల్లికార్జునరావు





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 9)**

మాచర్ల పట్టణనికి సంబంధించిన వంగేవరపు క్రాంతి కుమార్ యు.ఎస్.ఎస్ ఫార్మా ఎనాలిస్టిక్స్ నూతన బ్రాంచ్‌ని గ్రేటర్ హైదరాబాద్ ప్రగతి నగర్ లోని పారిశ్రామిక వాడలో ఘనంగా ప్రారంభించారు. మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ లోని ప్రముఖ ఫార్మాసిటికల్స్ ప్రతినిధులు, బిజెపి, మరియు కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొని వంగేవరపు క్రాంతి కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు. యాగంటి మల్లికార్జున రావు ప్రముఖ ఫార్మాసిటికల్స్ పారిశ్రామిక ప్రముఖులతో మాట్లాడుతూ వెనకబడిన మాచర్ల ప్రాంతానికి సంబంధించిన బి ఫార్మసీ, ఎం ఫార్మసీ చేసిన నిరుద్యోగ యువతి యువకులకు ఫార్మసిటికల్స్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. యాగంటి కలిసిన ప్రముఖులలో డిఆర్ కిరణ్ కుమార్ అంకల్లా (హెటిరో) హెచ్ ఓ డి, వెంకట స్వామి లీడర్ (బి ఆర్ ఎస్ పార్టీ ), శ్రీనివాస్ యారాబోలు (కాంగ్రెస్ లీడర్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీకాంత్, నవీన్ పెనుగొండ, షణ్ముఖ తేనేపల్లి, లింగయ్య, పాల్గొన్నారు.

## ఆత్మకూరులో మళ్లీ మొదలైన ఆనం మార్కు అభివృద్ధి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 9)**

ఆత్మకూరులో ఆనం మార్కు అభివృద్ధి మళ్లీ మొదలైంది. దశాబ్దకాలం తరువాత ఆత్మకూరులో పెద్దఎత్తున అభివృద్ధి పనుల పరంపర ప్రారంభమైంది. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఆదివారం నిర్వహించారు. ఆత్మకూరుకు మంత్రి పొంగూరు నారాయణ, ఎం డి ఫరూక్, సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అధికార యంత్రాంగమే కదిలివచ్చింది. తొలుత మంగళకర వాయిద్యాలు, కోలాట నృత్యాలతో మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి అపూర్వ స్వాగతం పలికారు ఆత్మకూరు ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు. ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీ ప్రజల కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో శ్రీ సీతారాముల స్వామి వారి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రులు అనంతరం మంత్రులతో కలిసి శిలాఫలకాన్ని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆవిష్కరించారు.

## నేర నియంత్రణకి చురుకుగా పని చేయాలి

**పెండింగ్ కేసుల పై సత్వర చర్యలు**
**చెడు నడత గల వారి పై నిఘా ఉంచాలి**
**జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశం**

**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఫిబ్రవరి 9)**

నిత్యం పెరుగుతున్న నేరాల నియంత్రణ నివారణతో పాటు పెండింగ్ లో ఉన్న కేసుల పై సత్వర చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఎ ఆర్ దామోదర్ జరుగుమల్లి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జరుగుమల్లి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పనితీరు నేర నియంత్రణ,చెడునడత గల వారి పై చర్యలు, ఇతర విషయాలు పోలీస్ స్టేషన్ నిర్వహణ పై ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరుగుమల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయిన నేరాలు, నేరాల నియంత్రణ నివారణకి చేపట్టే చర్యలు, ప్రజా పోలీస్, మహిళా రక్షణ పోలీస్ సేవ వంటి పలు అంశాల అమలు తీరును ఆయన సమీక్షించారు. గ్రామాల కేంద్రంగా చెలామణి అవుతున్న గంజాయి నివారణ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రమాదాల నియంత్రణ కి వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించే విధంగా చేపడుతున్న చర్యల గురించి సమీక్షించారు. ప్రజా పోలీస్, ప్రజా రక్షణ శాంతి భద్రతల పరిరక్షణ, నిఘా,వంటి పలు అంశాల పై జరుగుమల్లి ఎస్పై మహేంద్రని ఎస్పీ దామోదర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య, జరుగుమల్లి ఎస్ఐ మహేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.











## కేటీఆర్ స్కూల్లో ఘనంగా వీడ్కోలు సభ




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 9)**

స్థానిక కేటీఆర్ స్కూల్లో స్కూల్ అధినేత కుందూరు తిరుపతిరెడ్డి,




కరస్పాండెంట్ రఘురాంరెడ్డి నేతృత్వంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి .రామి రెడ్డి , ఎం ఈ ఓ, శ్రీనివాసులు, ఎంఈఓ , కొండారెడ్డి , ఎంఈఓ , సంజీవ్ ఎంఈఓ , విజయ భాస్కర్ రెడ్డి హెచ్ఎం, మాధవ శర్మగారు హెచ్ఎం, కోటి రెడ్డి హెచ్ఎం హాజరు కాగా చైర్మన్ కుందూరు తిరుపతి రెడ్డి , సరస్వతి దేవి చిత్రపటానికి పుష్పాల సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు చదువు చెప్పిన గురువులను జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎప్పుడూ మరవకూడదని తెలియజేశారు. అలాగే అక్కడికి వచ్చిన అతిథులు విద్యార్థులకు పరీక్షల పట్ల కొన్ని మెలకువలు తెలియజేశారు. స్కూల్ కరస్పాండెంట్ రఘురాం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ కూడా ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదని తెలియజేశారు. తదుపరి 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్టును బహుమతిగా అందజేశారు. తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థినీ, విద్యార్థులు

## కనిగిరి డీఎస్పీని కలిసిన మానవ హక్కుల పరిరక్షణ సమితి

**జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దిశెట్టి భారతి**




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 9)**

కనిగిరి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సాయి ఈశ్వర్ యశ్వంత్‌ని మర్యాదపూర్వంగా కలిసారు భారతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దిశెట్టి భారతి. ఈ సందర్భంగా పలు సమస్యల మీద డీఎస్పీ చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించి ఈ సందర్బంగా డీఎస్పీ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్‌కి ఎప్పుడు మా పోలీస్ డిపార్ట్మెంట్ అండగా ఉంటామని తెలిపారు.

## 12న విద్యుత్ ఉద్యోగుల ఉచిత వైద్య, రక్తదాన శిబిరం





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 9)**

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఆధ్వర్యంలో 12వ తేదీ ఒంగోలులోని యూనియన్ కార్యాలయ ఆవరణలో ప్రాంతీయశాఖ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ సంజీవరావు, సిహెచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని మార్కాపురం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కే మల్లికార్జునరావు, సిహెచ్ రవికాంత్ తెలిపారు. ఏ.పి.ఈ. ఈ.యు 1104 యూనియన్ కార్మికుల శ్రేయస్సు లక్ష్యంగా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అలుపెరగని పోరాటాలు చేస్తూ 75 వసంతాలు పూర్తిచేసుకుని 76 వసంతంలోకి అడుగెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని యూనియన్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు మరియు ఉచిత మెడికల్, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ.పి.ఈ.ఈ.యు 1104 యూనియన్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలకు మార్కాపురం డివిజన్ నుంచి అధిక సంఖ్యలో విద్యుత్ కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివిజన్ నాయకులు కోరారు.

## మానవత్వం చాటుకున్న ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్








(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, ఫిబ్రవరి 9)

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం నాయుడుపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులకు స్వయంగా ఆసుపత్రికి తరలించి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై టంగుటూరు వైపు ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు, అదే దిశగా వస్తున్న ఏపీ39 టీబీ 6334 నంబరు గల కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. అదే మార్గంలో ప్రయాణిస్తూన్న జిల్లా ఎస్పీ సంఘటనా స్థలాన్ని గమనించి, వెంటనే తమ వాహనాన్ని ఆపి గాయపడిన వారికి సహాయం అందించారు. ఆ సమయంలో తాలూకా హైవే మొబైల్ ఉన్నది. అంబులెన్స్ (1033) కు కాల్ చేసి ప్రథమ చికిత్స చేయించడంతో పాటు, బాధితులను సమీప ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రమాదానికి కారణమైన కారును నడిపిన వ్యక్తిని తనిఖీ చేయించి, అతడు మద్యం సేవించి వాహనం నడిపినట్లు నిర్ధారణ కావడంతో, సంబంధిత అధికారులకు అతనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సకాలంలో గాయపడిన వ్యక్తులను వెంటనే అంబులెన్స్‌లో పంపించి, తన మానవత్వాన్ని చాటుకున్న ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పై ప్రజలు ప్రశంసలు కురిపించారు.

## యోగానంద నరసింహ స్వామికి ఎమ్మెల్యే తాటిపర్తి ప్రత్యేక పూజలు





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 9)

సదుర్గ శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి 69వ పుట్ట తిరుణాల సందర్భంగా పెద్దారవీడు మండలంలోని తోకపల్లి గ్రామంలో నిర్వహించిన తిరుణాలకు ముఖ్య అతిథులుగా ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని పూజారి భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ జిల్లెల మల్లేశ్వరి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తోకల ఆవులయ్య యాదవ్, మండల నాయకులు యేర్వ శీనారెడ్డి, రామాంజనేయరెడ్డి, అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వైసీపీ నాయకులు కో ఆప్షన్ మెంబర్ షేక్ బుజ్జి, యూత్ అధ్యక్షులు దినేష్, మూల సంత్యంరెడ్డి, తిమ్మారెడ్డి, గోగులమూడి శివారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 12న హనీఫ్ షా ఖాద్రి ఉరుసు మహోత్సవం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 9)

మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలో వెలిసిన శ్రీ హజరత్ సయ్యద్ హ నీఫ్ షా ఖాద్రి అవులియా బాబా ఉరుసు మహోత్సవం ఈ నెల 11వ తేదీన ప్రారంభం కానుందని దర్గా పీఠాధిపతి సయ్యద్ తాజ్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీన గుసూల్ ముబారక్ కార్యక్రమంతో మహోత్సవ ప్రారంభమవుతుందని, 12వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు జెండా ఉత్సవం ,గంధోత్సవం , సాయంత్రం అన్నదాన కార్యక్రమం ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, 13వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు దీపారాధనతో ఉరుసు మహోత్సవం ముగుస్తుందని వివరించారు.

# ఓట్లు వేసిన మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత పెంచాలి

### కూటమీ ప్రభుత్వంలో మాదిగలకు మొండి చేయి చూపిస్తున్నారు
### ఒంగోలు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదిగల కేటాయించాలి
### మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)



టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయానికి ఓట్లు వేసి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి విశేషంగా కృషి చేసిన మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో మొండి చేయి చూపిస్తున్నారని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలులోని స్థానిక ఎం ఎస్ పి ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటుతున్నప్పటికీ ప్రకాశం జిల్లాలో మాదిగలకు మాత్రం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో కూటమీ ప్రభుత్వం విఫలమవుతుందని సుజన్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. జీ.ఓ.ఎంఎస్ 25 కింద 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రకాశం జిల్లాలోనే ఎస్సీ జనాభాలలో మాలల కంటే మాదిగలు (1,70,000)లక్షా డెబ్బై వేల మంది ఎక్కువ జనాభా కలిగి ఉన్నారని కానీ రాజకీయంగా మాత్రం మాల సామాజిక వర్గాలకు చెందిన వారికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దీనికి నిదర్శనమే జిల్లాలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి , ఒంగోలు నగర మేయర్, జిల్లాలో ఉన్న ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో ఉన్న ఎమ్మెల్యేలు కూడా మాల సామాజిక వర్గానికి చెందిన వారే నన్నారు. ఓట్లు వేసే దగ్గర మాదిగలు ఉంటున్నారని రాజ్యాధికారం, నాయకత్వం, ప్రాతినిధ్యం వహించే దగ్గర మాలలు సింహభాగం అనుభవిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు ఎ ఎం సి ఛైర్మన్ ఎస్సీ రిజర్వుడు కు కేటాయించడం జరిగిందని ఆ చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీకి మాదిగలే ఎక్కువ సంఖ్యలో ఓట్లు వేస్తూ గెలుపులో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిన సంగతేనన్నారు. 2019 – 24 మధ్య వైసీపీ అధికారంలో మాదిగలకు ఎటువంటి రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు దీని కోసమే ఆ పార్టీని భూస్థాపితం చేయడం కోసం తెలుగుదేశంతో పాటుగా జనసేన బిజెపి కూటమీ ప్రభుత్వానికి బేషరతుగా రాష్ట్రంలో యావత్తు మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లేసి కూటమి ప్రభుత్వం విజయానికి కృషి చేశామన్నారు అదే విధంగా ప్రకాశం జిల్లాలో కూడా ఆ కూటమి పార్టీకి అధిక సీట్లు రావడానికి మాదిగలు దోహదపడ్డారని అంశాన్ని మర్చిపోకూడదని ఆయన తెలియజేశారు. మాదిగలపై రాజకీయ వివక్ష కొనసాగించకూడదన్నారు. ఓట్లేసి రాజ్యాధికారాన్ని అందించిన మాదిగ కులాన్ని మర్చిపోకూడదని దీనిని కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఆయా కూటమి పార్టీ ల పెద్దలు గుర్తించాలన్నారు. నామినేట్ పదవుల్లో రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు సింహభాగం మాదిగల కేటాయించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఇప్పటివరకు ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఏఎంసీ చైర్మన్ మాదిగలకి ఇప్పటివరకు కేటాయించలేదని ఇప్పుడు ఎస్సీ రిజర్వేషన్ కావడంతో మాదిగలకే కేటాయించాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీలకు విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వానికి ఓట్లేసి అండదండలుగా ఉంటున్న మాదిగ సామాజిక వర్గానికి రాబోయే నామినేటెడ్ పదవుల్లో సింహభాగం కేటాయించాలని సుజన్ మాదిగ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీఎస్ నాయకులు త్యాగరాజు, బాలాజీ, జయరాజు, రాజేష్, ఏసోబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ సమావేశం




(షన్ముఖ వెలుగు, బేస్తవారపేట, ఫిబ్రవరి 9)

ఏపీటీఎఫ్ బేస్తవారిపేట మండలశాఖ సమావేశం ఆదివారం ఆ సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలు, పరిష్కారాల గురించి చర్చించారు. సమావేశం అనంతరం దాతలకు సన్మానం జరిపారు. దాతలు ఇచ్చిన నగదుతో సంఘ సహకారంతో సభ్యులకు బ్యాగులు అందజేశారు. జాతీయగీతం ఆలాపానతో సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు, ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.







## మంత్రి స్వామి, ఛైర్మన్ సత్యను కలిసిన విద్యుత్ కార్మిక సంఘం నేతలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 9)

తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి నివాసం వద్ద కలిసి విద్యుత్ సమస్యలపై మంత్రికి వివరించారు. అనంతరం విద్యుత్ కార్మిక సంఘం డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు. తదుపరి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను కలిసి డైరీ, క్యాలెండర్ ఇచ్చి సమస్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ నాయకులు, డివిజన్ నాయకులు, తెలుగునాడు విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.




## క్యాన్సర్, డ్రగ్స్‌పై యువత అవగాహన కలిగి ఉండాలి

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)






క్యాన్సర్, డ్రగ్స్‌పై యువత అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. చిన్నవయస్సులోనే డ్రగ్స్‌కు బానిసలు కావటం వల్ల గుండె సంబంధిత వ్యాధులతో చిన్నవయస్సులోనే గుండెపోటుతో యువత మరణిస్తున్నారన్నారు. రైజ్ ఇంజనీరింగ్ కళాశాల, టెక్‌బుల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె మారథాన్ రన్‌లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మినీస్టేడియంలో నిర్వహించారు. క్యాన్సర్, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు శ్రీకృష్ణసాయి రైజ్ ఇంజనీరింగ్ కళాశాల, టెక్‌బుల్ ఆధ్వర్యంలో 5కె మారథాన్ రన్ నిర్వహించటం అభినందించదగిన విషయని ఎమ్మెల్యే దామచర్ల అన్నారు. యువత ట్రిపుల్ రైడింగ్, స్పీడ్ డ్రైవింగ్, శబ్దకాలుష్యాన్ని కలిగించే సైలెన్సర్లను ఉపయోగించరాదని యువతకు సూచించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ యువతకు మార్గనిర్దేశకత్వం చేసే మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఎస్పీ ఎ ఆర్ దామోదర్ హెల్మెట్‌ను చూపించి ప్రతి ఒక్కరు ప్రాణరక్షణ కోసం హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు షుగర్, బీపీ లాంటి వ్యాధులకు గురవుతున్నారని, టీవీలు, వీడియో గేమ్స్, సెల్‌ఫోన్స్ ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తున్నాయన్నారు. వీటిని నియంత్రించేందుకు ఇలాంటి రన్‌లు ఉపయోగపడతాయని తెలిపారు. రైజ్ కాలేజీ కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు మాట్లాడుతూ తాము చేపట్టిన ఈ మారథాన్ రన్‌కు కలెక్టర్, ఎస్పీ, నగరపాలక సంస్థ సహకారాన్ని అందించారని తెలిపారు. ఈ సందర్భంగా మారథాన్‌రన్‌లో పాల్గొన్న విజేతలు పురుషులు, మహిళల విభాగంలో ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు. ప్రథమ 20 వేలు, ద్వితీయ 15 వేలు, తృతీయ బహుమతి 10 వేలు, 2 వేల చొప్పున పది మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. వీరితోపాటు చిన్నారులు కూడా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి కూడా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, రైజ్ కాలేజీ ట్రెజరర్ శిద్దా భరత్, శిద్దా వెంకటేశ్వరరావు, రంగమన్నార్, శిద్దా సూర్యకుమారి, శిద్దా ప్రవల్లిక, శిద్దా లత, టెక్‌బుల్ భాస్కరరెడ్డి, ఉపాస్ హాస్పటల్ డాక్టర్ చావల ప్రకాష్, కీర్తి మెడికల్స్ వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు









# ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

## అందరి సహకారంతోనే శరవేగంగా అభివృద్ధి

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 9)

ఆత్మకూరులో అట్టహాసంగా అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు నారాయణ, ఫరూక్, బిసి జనార్దన్‌రెడ్డి, సవిత, ఎంపీ వేమిరెడ్డిలు పాల్గొని టీడ్కో కాలనీలో రామాలయం, పంచాయతీరాజ్ అతిథి గృహానికి శంకుస్థాపనల ఆర్‌అండ్‌బి అతిథిగృహం, బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో పెద్దఎత్తున మంత్రి ఆనం ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పొంగూరు నారాయణ, ఎం డి ఫరూక్, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్‌లు పాల్గొన్నారు. తొలుత ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీ ప్రజల కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 20 లక్షలతో శ్రీ సీతారాముల స్వామి వారి దేవాలయ నిర్మాణానికి మంత్రులు భూమి పూజ చేశారు. అనంతరం మంత్రులతో కలిసి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆత్మకూరులో జడ్పీ నిధులు 1.70 కోట్లతో నూతన పంచాయతీరాజ్‌అతిథి గృహ నిర్మాణానికి జిల్లా ఇన్ చార్జ్ మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఆత్మకూరులో ఆధునీకరించిన ఆర్ అండ్ బి అతిథి గృహాన్ని రాష్ట్ర రహదారులు, భవనముల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించి, అనంతరం నూతన మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి ఆత్మకూరు నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యేలు ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. 2014కు ముందు తన హయాంలో మొదలుపెట్టి పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గం పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైందన్న మంత్రి, ఆత్మకూరు అభివృద్ధిలో మంత్రులు, ఎంపీ, పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన అభివృద్ధిని ఒక్కశాతం కూడా వైసీపీ ఎమ్మెల్యేలు ముందుకు తీసుకెళ్లలేకపోయారన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి సోమశిల ప్రాజెక్ట్ పరిస్థితి అయోమయంగా మారినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇటీవల తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమశిలను పరిశీలించి సోమశిల హైలెవల్ కాలువ పనులను, అప్రాన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. నియోజకవర్గంలో పర్యటించి ప్రజల కష్టాలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు చెప్పారు. ఆ మేరకు అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో బాలికలకు విద్య ఎంతో అవసరమని భావించి అనేక విద్యాసంస్థలను గతంలో తాను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ మేరకు తాజాగా మహాత్మాజోతిరావు పూలే బీసీ బాలికలపాఠశాలను ఆత్మకూరుకు తీసుకొచ్చి, తాత్కాలికంగా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్వరలోనే నూతన భవనాల నిర్మాణానికి 10ఎకరాల భూమిని సేకరించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, మంత్రి నారాయణ కలెక్టర్‌కు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అడిగిన వెంటనే నిధులిచ్చి ఈ పాఠశాల ప్రారంభోత్సవానికి సహకరించారని చెప్పారు. బాలికలకు విద్య నేర్పిస్తే ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని భావించి ఈ గురుకుల విద్యాసంస్థను ఏర్పాటుచేసేందుకు కృషి చేసినట్లు చెప్పారు. ఆర్‌అండ్‌బి మంత్రి జనార్దన్‌రెడ్డి అడిగిన వెంటనే నిధులిచ్చి ఆర్‌అండ్‌బి అతిథిగృహాన్ని పూర్తిచేసేందుకు సహకరించారని చెప్పారు. అమృత్%-%2 కింద ఆత్మకూరు ప్రజల దాహార్తి తీర్చేందుకు మంత్రి నారాయణ చొరవ చూపుతున్నారని చెప్పారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఆత్మకూరుకు ప్రత్యేకంగా కేంద్రం నుంచి ఇళ్లు మంజూరు చేయించారని చెప్పారు. అందరి సహకారంతోనే ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏఎస్‌పేట దర్గా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సహకరిస్తామని చెప్పినట్లు మంత్రి చెప్పారు. రాబోయే కాలంలో మరింత వేగంగా ఆత్మకూరు అభివృద్ధికి అందరి భాగస్వామ్యంతో కృషి చేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని, మహిళా పక్షపాత ప్రభుత్వమని చెప్పారు. బడ్జెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీసీలకు పెద్దపీట వేశారని చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్తను తయారుచేయాలనే సంకల్పంతో బీసీ కార్పొరేషన్ ద్వారా ఇతోధికంగా రుణాలు మంజూరు చేస్తూ పలు పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలిస్తున్నట్లు చెప్పారు. లక్షమంది మహిళలకు టైలరింగ్‌లో ట్రైనింగ్ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు కూడా అందిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం బీసీ హాస్టల్స్‌ను నిర్వీర్యం చేసిందని, కనీసం డైట్ బిల్లులు కూడా ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం బీసీ హాస్టళ్ల భవన మరమ్మతులకు 100కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 105 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు వుంటే అందులో 105 పాఠశాలలను టీడీపీ ప్రభుత్వమే ప్రారంభించినట్లు చెప్పారు. పెనుగొండ, ఆత్మకూరులో కూడా ఈ ఏడాది నుంచి గురుకుల పాఠశాలలను ప్రారంభించినట్లు చెప్పారు. అన్ని సంక్షేమ హాస్టళ్లకు వచ్చే సంవత్సరం నుంచి సన్న బియ్యాన్ని అందించి విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించనున్నట్లు ఆమె చెప్పారు. అన్ని హాస్టళ్లలో మౌలిక వసతులతో పాటు ఇన్వర్టర్లు, సిసి కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్‌డిఎ ప్రభుత్వం బీసీల పక్షపాత ప్రభుత్వంగా ఆమె పేర్కొన్నారు. రహదారులు భవనముల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల పాపాలతో రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. తమ ప్రభుత్వహయాంలో అన్ని రోడ్లకు మరమ్మతులకు, అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. 27వేల కిలోమీటర్ల మేర రోడ్ల మరమ్మతులకు 1120 కోట్లు నిధులు మంజూరు చేశామని, ఇప్పటికివరకు 79శాతం పనులు పూర్తి కాగా 18వేల కిలోమీటర్ల మేర రోడ్డు మరమ్మతులు పూర్తి అయినట్లు చెప్పారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన 2500 కోట్ల బకాయిలను కూడా తమ ప్రభుత్వం చెల్లించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో కేంద్ర రవాణాశాఖ మంత్రి గడ్కరీ రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి 90వేల కోట్ల వరకు నిధులు మంజూరు చేశారని చెప్పారు. రహదారులు బాగుంటేనే పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధిచెందుతుందని, ఆ దిశగా రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నెల్లూరుజిల్లాలో 4వేల కిలోమీటర్ల మేర రోడ్లపై గుంతలను పూడ్చేందుకు 37వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. 80శాతం మేరకు పనులు పూర్తి అయినట్లు చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో 1300 కి.మీ. రహదారులను పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏజెన్సీకి అప్పగించి రహదారుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.





రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ టీడ్కో ఇళ్ల సముదాయాల్లో రామాలయాలను నిర్మించాలని ఆనం సంకల్పించడం గొప్ప విషయమన్నారు. వైసిపి ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అపార అనుభవంతో మళ్లీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులను సద్వినియోగం చేస్తామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను తీసుకొచ్చామని, స్వచ్ఛభారత్, అమృత పథకాల నిధులతోద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 2019లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా 5350 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని, వైసిపి ప్రభుత్వం రావడంతో కేంద్ర ప్రభుత్వం 70 శాతం నిధులు అందించేందుకు రాష్ట్రానికి అవకాశం కల్పిస్తే మ్యాచింగ్ ఇవ్వకుండా నిధులు రాకుండా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి ఆ నిధులను తిరిగి తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అమృత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 8500 కోట్లు మంజూరు చేసి మూడేళ్లు గడిచిందని, అందుకు వైసిపి ప్రభుత్వం మొదటి విడతగా మ్యాచింగ్ ఇవ్వాల్సి ఉన్న ఇవ్వలేదన్నారు. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కేంద్ర ప్రభుత్వం అందించాల్సిన రూ.2500 కోట్ల స్వచ్ఛభారత్ నిధులు వైసిపి ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాండ్స్ ఇవ్వకపోవడంతో ఆగిపోయాయన్నారు. 2014-19 లో తాను ముఖ్యమంత్రి తో మాట్లాడి రాష్ట్రానికి 11 లక్షల ఇళ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. మా మీద కక్షతో వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మొదటి విడతగా స్వచ్ఛభారత్ నిధులను కేటాయించిందని త్వరలో మ్యాచింగ్ ఇచ్చి పూర్తిస్థాయి నిధులను అందిపుచ్చుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల అభివృద్ధికి మరో వెయ్యి కోట్ల నిధులు కేటాయింపు జరుగుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలు మరి కొద్ది రోజులు సహకరిస్తే పరిపాలన గాడిలో పడుతుందని, ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేరుస్తామని మంత్రి స్పష్టం చేశారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం తరహాలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకునేందుకు ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 30వేల టిడ్కో గృహాలు మంజూరైతే ఆత్మకూరుకు 1056 ఇళ్లను మంజూరు చేయించినట్లు చెప్పారు. టిడ్కో కాలనీల్లో రామాయాలు నిర్మించడం చాలా సంతోషదాయకమన్నారు. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న జిల్లాకు బీపీసిఎల్, ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టులు రావడం గర్వకారణంగా ఉందన్నారు. మన రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఇతోధికంగా నిధులిస్తూ సహకరిస్తుందన్నారు. రైల్వే ప్రాజెక్టులకు 9వేల 400కోట్లు మంజూరు చేసిందన్నారు. జిల్లాలోని పాటూరు వీవర్స్ క్లస్టర్‌కు 78లక్షలు 200మంది కుటుంబాలకు మంజూరు చేసినట్లు చెప్పారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ సౌరవిద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని ఎంపీ చెప్పారు. అనంతరం బీసీ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులతో మంత్రులు ముఖాముఖీగా మాట్లాడి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటర్ సత్యనారాయణ, డైరెక్టర్ మాధవీలత, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్షమ్మ, ఆర్‌అండ్‌బి ఎస్ఈ గంగాధర్, పిఆర్ ఎస్ఈ అశోక్‌కుమార్, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, ప్రిన్సిపాల్ రమ్యశ్రీ, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమితోనే యువత భవితకు భరోసా

## చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

### కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించాలని జీవీ ప్రచారం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 9)

రాష్ట్రంలో కూటమి పాలనతోనే యువత భవితకు భరోసా అని, ప్రభుత్వం వచ్చిన 7 నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే నిరూపించారన్నారని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అందుకే పట్టభద్రులంతా ప్రగతికి ఓటేసి ప్రభుత్వంతో కలిసి రావాలన్నారు. కూటమి అభ్యర్థికి ఓటు నిరుద్యోగుల ఉద్యోగావకాశాలకు తొలి మెట్టు అవుతుందన్నారు. ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం వినుకొండలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రచారం నిర్వహించారు. స్థానిక 7వ వార్డులో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కూటమి నాయకులతో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఆలపాటికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు, ఉద్యమాలు నడిపారని, ప్రజల కోసం కష్టపడే ఆలపాటికి ఓటువేసి ఆశీర్వదించాలన్నారు.



# నీటి సమస్యలు లేకుండా చూడాలి

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 9)

ఒంగోలులో జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో నియోజకవర్గంలోని పలు సమస్యలపై యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరుగుతున్న ప్రోటోకాల్ ఉల్లంఘనపై జిల్లా అధికారులను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. ఒంగోలులో జెడ్పి సమావేశంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అభ్యర్థనను సానుకూలంగా స్పందించారు మంత్రి స్వామి. యర్రగొండపాలెం జగనన్న కాలనిలో విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలు అవ్వడంతో సరైన వైద్యం అందక బాధపడుతున్న పెద్దపోగు గురవయ్యకు ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు మంత్రి స్వామి. త్రిపురాంతకం నుండి యర్రగొండపాలెం రోడ్డు గుంతలతో వాహణదారులు ఇబ్బందులు పడుతుండడంతో నూతన డబుల్ రోడ్డు నిర్మాణం గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు..పుల్లలచెరువు నుండి యర్రగొండపాలెం రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. యర్రగొండపాలెం నుండి పాలుట్ల రోడ్డు లేకపోవడమతో గిరిజనులు తీవ్ర ఇబ్బందుకు పడుతున్నారని, ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు గిరిజనులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని గిరిజనులకోసం రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. లేని పక్షంలో రోడ్డుకు మరమత్తులు చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో అంతర్గత రోడ్డులు నిర్మాణం చేయాలన్నారు. నియోజకవర్గంలోని త్రాగునీటి సమస్యలు ఎక్కువ ఉన్నాయని నీటి సమస్యలు లేకుండా అధికారులు చూడాలని ప్రతి మండలం నుండి కనీసం 10 కొత్త బోర్లు ఎర్పాటు చేసి నీటి ఎద్దడి లేకుండా చూడాలని అన్నారు. యర్రగొండపాలెం నుండి ఒంగోలుకి బస్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజల సౌకర్యార్థం కోసం ఒక బస్సు ను ఎర్పాటు చేయాలని అన్నారు. యర్రగొండపాలెం టౌన్ లో అంతర్గత మురుగు కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యర్రగొండపాలెంలో అంతర్గత డ్రైనేజ్‌ను నిర్మించాలని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అటవీప్రాంతాల్లో ఉన్న గిరిజన నిర్వాసితులకు పక్కా గృహాలను మంజూరు చేయాలని ఆయన కోరారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## శ్రీ కృష్ణసాయి రైజ్ ఇంజనీరింగ్ కళాశాల, టెక్‌బుల్ ఆధ్వర్యంలో మినీస్టేడియం వద్ద 5కె మారథాన్ రన్








(షన్ముఖవెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

శ్రీ కృష్ణసాయి రైజ్ ఇంజనీరింగ్ కళాశాల, టెక్‌బుల్ ఆధ్వర్యంలో మినీస్టేడియం వద్ద 5కె మారథాన్ రన్‌ను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఫ్లవర్స్ గన్ పేల్చి ప్రారంభించారు. మినీస్టేడియం వద్ద ప్రారంభమైన రన్ మిరియాలపాలెం సెంటరు వద్ద యూటర్న్ తీసుకుని మళ్ళీ మినీస్టేడియం వరకు సాగింది. మినీస్టేడియంలో రన్‌కు ముందు యువత నృత్యాలు చేసి అలరించారు. చిన్నారులు, యువకులు, మహిళలు, వృద్ధులు సైతం ఈ 5కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. 5కె రన్ జరిగే ప్రాంతంలో రన్నింగ్‌లో పాల్గొన్న వారికి ఎటువంటి ఆరోగ్య సమస్య తలెత్తినా నివారించేందుకు ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్, మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలీసులు రన్నింగ్ చేసేవారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. పాల్గొన్న ప్రతి యువతీ యవకుడికి టీషర్టు, క్యాప్ అందజేశారు. కార్యక్రమంలో ఎఎస్పీ నాగేశ్వరరావు, మాజీ టిటిడి బోర్డు మెంబర్ శిద్దా సుధీర్‌బాబు, శిద్దా వెంకటేశ్వరరావు, రైజ్ కాలేజీ ట్రెజరర్ శిద్దా భరత్, శిద్దా సుధీర్, రంగమన్నార్, శిద్దా సూర్యకుమారి, శిద్దా ప్రవల్లిక, శిద్దా లత, టెక్‌బుల్ భాస్కరరెడ్డి, ఉపాస్ హాస్పటల్ డాక్టర్ చవల ప్రకాష్, కీర్తి మెడికల్స్ వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటిని కలిసిన తెలుగు తేజం పోతిరెడ్డి శివారెడ్డి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 9)

గత నెల జనవరి 19వ తేదీన ఢిల్లీలో జరిగిన ఖోఖో వరల్డ్ కప్‌లో ఏపీ, తెలంగాణ నుంచి ఇండియా టీమ్‌కు ఎంపిక కావడమే కాకుండా తన అద్భుత ఆట తీరుతో,ఆ పోటీల్లో బెస్ట్ ప్లేయర్‌గా నిలిచి, తొలిసారిగా గోల్డ్ మెడల్ గెల్చుకున్న మన తెలుగు తేజం పోతిరెడ్డి శివారెడ్డి, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి ఆదివారం చిలకలూరిపేటలోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పంగులూరు ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడమీలో కోచ్ సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఇండియా టీమ్ తరపున జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అద్భుతంగా రాణిస్తున్న యువ క్రీడాకారుడు పోతిరెడ్డి శివారెడ్డికి అభినందనలు తెలిపారు,మున్ముందు ఏ సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానని, మున్ముందు యువక్రీడాకారుడు శివారెడ్డి మరింతగా రాణించి ఖోఖోలో దేశానికి, రాష్ట్రానికి, కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పెండింగ్ బిల్లులపై ప్రశ్నించిన ఎమ్మెల్సీ తూమాటి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 9)

ఒంగోలులో జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉలవపాడు మండలం పరిధిలోని కరేడు గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ భవన నిర్మాణం పూర్తి చేయుట, బీసీ వెల్ఫేర్ (బాలికల) హాస్టల్ నిర్మాణం పూర్తి చేయుట, గుడ్లూరు, లింగసముద్రం మండలాల్లోని వివిధ పంచాయతీల పరిధిలో పెండింగ్ ఉన్న బిల్లులను త్వరితగతిన మంజూరు చేయుట గురించి, అంగన్వాడీ, డ్వాక్రా మహిళా సంఘాల సమస్యలు, ప్రోటోకాల్ ఉల్లంఘన అంశం, ఇతర అంశాలపై ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ప్రశ్నించారు.

## పెదపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు

# ఇండిగో పెయింట్స్ సాయం

### కొత్తగా కట్టిన ఐదు గదులకు పూర్తి స్థాయిలో రూ.1.20 లక్షలు విలువ చేసే ఇండిగో పెయింట్స్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 9)

ఇండిగో పెయింట్స్ వారి సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా పెదపట్టపుపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కొత్తగా కట్టిన ఐదు గదులకు పూర్తి స్థాయిలో ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఖరీదు చేసే ఇండిగో పెయింట్స్‌ను ఉచితంగా ఈరోజు 100 మంది పెయింటర్స్‌తో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు ఇండిగో సంస్థ రాష్ట్ర బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి, స్థానిక భవాని పెయింట్స్ అధినేత ప్రళయకావేరి శ్రీనివాసులు, నెల్లూరు సేల్స్ ఆఫీసర్ అమరేష్, అసిస్టెంట్ మేనేజర్ ఉమా శంకర్, బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు పెయింటింగ్‌లో పాల్గొన్న పెయింటర్స్ అందరికీ కూడా బహుమతులు అందజేశారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సోషల్ ఉపాధ్యాయుడు సుదర్శి భాస్కరరావు అధ్యక్షత వహించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ వాయల తిరుపతిరావు, ఇండిగో పెయింట్స్ వారందరినీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయుడు శరత్, వర్క్ ఇన్‌స్ట్రక్టర్ నాగమల్లేశ్వరి, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.






# ఆరోగ్యమే మహా భాగ్యం.. ఆటకు వయసు అడ్డు కాదు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 9)

కనిగిరి కాస్మోపొలిటన్ క్లబ్ నందు గత రెండు దినముల నుండి కీర్తిశేషులు పులి వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ ఇన్విటేషన్ టోర్నమెంట్లో ఒంగోలుకు చెందిన చిరంజీవి ఆదివారం కనిగిరిలో జరిగిన పోటీలో పాల్గొని విజయం సాధించిన సందర్భంగా ఆయనను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం గా అలాగే ఆటలకు వయసు అడ్డు కాదు అని రుజువు చేసిన చిరంజీవి ఆయన సుమారు 50 సంవత్సరాలు నుండి టెన్నిస్ ఆట ఆడుతూ ఎన్నో పథకాలు సంపాదించి ఈరోజు కనిగిరి టోర్నమెంట్లో ఆయన హాజరై ఆడడం ప్రేక్షకులకు అబ్బురపరిచింది ప్రతి ఒక్కరు పెద్ద ప్రతి ఒక్క క్రీడాకారుడు వారిని పూర్తిగా తీసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని భావించి 87 ఏళ్ల వయసులో చిరంజీవి టెన్నిస్ ఆటను ఆడి అటు క్రీడాకారులను, శ్రేష్ట కలుద్దాం అబ్బురపరిచారు. వారిని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పుల్లి రాధాకృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లావ్ టెన్నిస్ అధ్యక్షులు జిఆర్ మోహన్‌రెడ్డి, కోశాధికారి అల్లూరి సత్యనారాయణ, వెలుగూరి చంద్రశేఖర్, నరసింహారావు, ప్రసాద్, న్యాయవాది సుమైర్ (హన్ను), తదితరులు పాల్గొన్నారు.





## డబుల్ ఇంజిన్ సర్కార్ పై నమ్మకానికి నిదర్శనం ఢిల్లీ గెలుపు

### చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోట వెంకట సుధాకర్‌కు జీవీ అభినందనలు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 9)



దేశవ్యాప్తంగా ఎన్డీయే డబుల్ ఇంజిన్ సర్కార్లపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం, ఆమోదానికి దిల్లీ ఎన్నికల్లో భాజపా ప్రభంజనమే నిదర్శనమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఎన్డీయే చేరే ముందు కూడా అదే చెప్పామని, ఇప్పుడు దేశం మొత్తంగా కూడా అదే అంగీకరిస్తోందన్నారు. ఒక బలమై లక్ష్యం కోసం బలమైన రాజకీయ నాయకత్వం అవసరమని, అది ఎన్డీయేతోనే సాధ్యమన్నారు. భారతీయ జనతా పార్టీ వినుకొండ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన కోట వెంకట సుధాకర్ ను ఆదివారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఆదివారం వినుకొండలోని జీవీ కార్యాలయంలో వెంకట సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కోట వెంకట సుధాకర్ గతంలో పట్టణ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీ అనే త్రిమూర్తుల చేతుల్లో రాష్ట్రం సురక్షితంగా ఉందని, అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకుని వెళ్తోందన్నారు. కూటమి ప్రభుత్వం కారణంగానే అమరావతి, పోలవరం, హైవేలకు నిధులతో పాటు బడ్జెట్‌లో అనేక కార్యక్రమాలకు కేటాయింపులు సాధించుకోగలుగుతున్నామని తెలిపారు.

## బడ్జెట్ పైన ఫిబ్రవరి 14 నుండి 20 వరకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార ఉద్యమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 9)

మండల పరిధిలోని కరేడు పంచాయితీ రామకృష్ణాపురంలో సిపిఎం శాఖా సమావేశం ఆదివారం రోజున కత్తి సుజాత అధ్యక్షతనలో జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల క్రితం కరేడు రామకృష్ణాపురం గిరిజనులకు స్మశాన స్థలం కేటాయించారని,అయితే ఇటీవల కాలంలో చుట్టుపక్కల రైతులు గిరిజనుల స్మశాన స్థలాన్ని ఆక్రమించి జామాయిల్ మొక్కలు వేశారని, స్మశాన స్థలాన్ని ఆక్రమించారని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకుని ఆక్రమణలను తొలగించి రామకృష్ణాపురం గిరిజనుల స్మశాన స్థలాన్ని వారికి అప్పజెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో ప్రాంతీయ కమిటీ సభ్యులు , ఏలూరి నాగార్జున, పొన్నం రామలక్ష్మమ్మ, చేవూరి వెంకటేశ్వర్లు, మల్లవరపు అంకమ్మరావు, వీసం సుభాషిణి, కత్తి వెంకటేశ్వర్లు, భారతి, జాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు

### హాజరైన మంత్రులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 9)

ఆత్మకూరులో మంత్రి ఆనం సారథ్యంలో అట్టహాసంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఆదివారం జరిగాయి. ఆత్మకూరులో జడ్పీ నిధులు రూ.1.70 కోట్లతో నూతన పంచాయతీరాజ్ అతిథి గృహ నిర్మాణానికి జిల్లా ఇన్ చార్జ్ మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఆత్మకూరులో ఆధునీకరించిన ఆర్ అండ్ బి అతిథి గృహాన్ని రాష్ట్ర రహదారులు, భవనముల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతన బీసీ గురుకుల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, నస్యం మహ్మద్ ఫరూక్, సవిత, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

### కొత్తమార్కెట్ రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 9)

గత 20ఏళ్లుగా అసంపూర్తిగా వున్న ఒంగోలు నగరంలోని కొత్త మార్కెట్ రోడ్డు పనులు పరిశీలించారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు. ఈరోజు మధ్యాహ్నం కర్నూల్ రోడ్డు నుండి కొత్త మార్కెట్‌కు వెళ్లే సిమెంట్ రోడ్డు గత 20సం'రాలుగా కోర్ట్ వివాదాలతో అసంపూర్తిగా మిగిలిపోవడం జరిగింది. దాని వలన ఒక్క రోడ్డు నుండి వచ్చే పోవు వాహనాలు వళ్ళ ప్రజల ఇబ్బందిలను గమనించి సిమెంట్ రోడ్డుకు నిధులు మంజూరు చేయడం జరిగినది. ఈరోజు జరుగుతున్న పనులను శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఈ రోడ్డు అసంపూర్తి వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈరోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారుల ఆదేశాలు ఇస్తున్నానన్నారు. అలాగే డివైడర్ రోడ్డు, ఎలక్ట్రికల్ షిఫ్టింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేసి వచ్చే వారానికి ప్రజలకు అందుబాటులో వుంచాలని కోరడం జరిగింది. రోడ్డుని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న నక్కల వాళ్ళు కూడా ఈస్థలం ను ఖాళీ చేసి మీకు ఇచ్చిన చోట వ్యాపారం చేసుకొని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలూరి వెంకటేశ్వర రెడ్డి, బండారు మదన్, మంచాల వెంకటేశ్వర్లు, అధికారులు, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



